VISALAANDHRA VIJAYAWADA Phone No. 876

4 పేజీలు ఒక అణా రిజిష్టర్డు నెం. A 193

**జాతివిచక్షణ సమస్యలపై చర్చలకు దక్షిణాఫ్రికా ప్రధాని నిరాకరణ**

లండన్, జూలై 2

జాతి విచక్షణ సమస్యలను చర్చించడానికై బ్రిటిష్ కామన్వెల్త్ సభ్యుల ప్రతినిధులను దక్షిణాఫ్రికా ప్రధాని స్ట్రైయిడమ్ కలుసుకోవలసినదిగా ఆయన అందుకు నిరాకరించారని నేడు ప్రకటించబడింది.

విశాలాంధ్ర

సంపుటి 5 ★ విజయవాడ: బుధవారం జూలై 4, 1956 ★ సంచిక 81

**ఇంజనీరింగు విద్యకు సదవకాశము**

గవర్నమెంటు పాలిటెక్నిక్ కాలేజీలో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ కోర్సులలో డిప్లమా అభ్యసించినవారు మా కాలేజీలో గవర్నమెంటు టెక్నికల్ పరీక్షలకు చదివింపబడుదురు. ప్రాస్పెక్టస్, అప్లికేషన్ ఫారము ఒక రూపాయి పంపియ్యడంద్వారా పంపి పొందవచ్చును.

ఐ. జానికిరామయ్య, ప్రిన్సిపాల్.

**ది మార్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్**

నాగేశ్వరరావురోడ్ - గాంధీనగరం, విజయవాడ - 2.

# హైద్రాబాదులో విశాలాంధ్ర కమ్యూనిస్టు మహాసభ ప్రారంభం

## తెలుగు ప్రజల శ్రేయస్సుకొరకు జరిగిన పోరాటాల్లో నేలకొరిగిన అమరవీరులకు జోహార్లర్పిస్తూ తీర్మానం

## ఇంకా నిర్బంధంలోనున్న రాజకీయ ఖైదీలను విడుదలచేయాలని, కేసులుఎత్తివేయాలనివిజ్ఞప్తి

***

### సభా నిర్వహణకు ముగ్గురితో అధ్యక్షవర్గం పదిహేనుమందితో సారథ్యసంఘం ఎన్నిక

(విశాలాంధ్ర ప్రత్యేక విలేఖరి)

హైద్రాబాదు, జూలై 2

తమ చిరకాల వాంఛితమైన విశాలాంధ్రను సాధించుకొన్న తెలుగు ప్రజలకు చేయెత్తి జైకొడుతూ విశాలాంధ్ర కమ్యూనిస్టు మహాసభ నేటి మధ్యాహ్నం ఇక్కడ తిక్కమెమోరియల్ హాలులో ప్రారంభమైంది.

ఆంధ్ర - తెలంగాణా ప్రాంతాల నుంచి ప్రతినిధులూ, ప్రేక్షకులూ మొత్తం 154 మంది మహాసభకు వచ్చారు.

సభా నిర్వహణకు శ్రీ ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి, మల్లెడ్డి రాజచంద్రశేఖరరావు, మద్దుం మొహియుద్దీన్‌గార్లతో అధ్యక్షవర్గాన్ని ఎన్నుకొన్నారు. ఆంధ్ర-తెలంగాణా కమిటీల కార్యవర్గ సభ్యులలోనుంచి 15 మందితో సారథ్య సంఘాన్ని ఎన్నుకొన్నారు.

సభవారు తొలుత విశాలాంధ్రలో ప్రజారాజ్య నిర్మాణానికి అసువు లర్పించిన అమరవీరులకు అంజలి ఘటించి జోహారులర్పించారు.

మహాసభ ప్రతిరోజూ ఉదయం తొమ్మిదినుంచి 12 వరకూ ఆ తర్వాత సాయంత్రం 3 నుంచి ఏడు గంటల వరకూ జరుగుతుంది.

మూడు రోజులపాటు రాజకీయ తీర్మానంపైనా, నిర్మాణ తీర్మానంపైనా చర్చలు జరుగుతాయి. తర్వాత విశాలాంధ్ర కమ్యూనిస్టుకమిటీనిఎన్నుకొంటారు.

చర్చనీయాంశాల నిర్ణయం ముగిసిన తర్వాతి నేటి సాయంత్రం రాజకీయ తీర్మానంమీద చర్చ ప్రారంభమైంది.

#### అమరవీరులకు జోహార్లు

అమరవీరులకు జోహార్లర్పిస్తూ చేసిన తీర్మానంలో ఇలా వుంది:

ఆంధ్ర జాతీయోద్యమాన్ని, విశాలాంధ్ర నిర్మాణాన్ని సాధించేందుకు జరిగిన పోరాటాలలో తెలుగువిద్దలెందరో రక్తం ధారవోసి అమరవీరులయ్యారు. తెలుగుదేశంలోని పీడిత ప్రజల హక్కుల రక్షణకొరకు, కార్మికుల, రైతుల, వ్యవసాయకూలీ, చేతపనివారి జీవనస్థాయిని పెంచేందుకు జరిగిన పోరాటాలలో ప్రజాసేవకు తెలుగుదేశ ప్రజాబాల్పిచారు.

విశాలాంధ్ర నిర్మాణం కొరకు, ముల్కీ-టి తెలుగు ప్రజల శ్రేయస్సు కొరకు జరిగిన నీరోచిత పోరాటాలలో అసంఖ్యాక అమరజీవులందరికీ ప్రస్తుత విశాలాంధ్ర కమ్యూనిస్టు మహాసభ జోహారులర్పించుచున్నది.

అమర వీరుల ఆశించిన విధంగా తెలుగుదేశాన్ని అభివృద్ధి చేయడానికి, తెలుగు ప్రజలకు సుఖసంపదలు చేకూర్చడానికి నిరంతరం కృషిచేస్తామని ఈ మహాసభ శపథం చేస్తుంది. అమర వీరులకు ఇవే మా జోహారులు!

#### రాజకీయ ఖైదీల విడుదల

ప్రజా పోరాటంలో నిర్బంధింపబడిన రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని కోరుతూ మహాసభ క్రింది తీర్మానాన్ని ఆమోదించింది:

తెలంగాణా పోరాటంలో పాల్గొన్నవారిలో వివిధ శాఖలక్రింద శిక్షింపబడిన 49 మంది కార్యకర్తలు, రైతులు, కూలీలు ఇంకా జైళ్లలో బాధ ప్రభుత్వపు వివిధ జైళ్ళలో నిర్బంధింపబడి ఉన్నారు. వీరిని విడుదల చేయడానికి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలేమీ అమల్లోకి రాలేదని తెలుపడానికి ఈమహాసభ విచారాన్ని ప్రకటించుచున్నది. ముల్కోటి ప్రజల చిరకాల వాంఛమైన విశాలాంధ్ర ఏర్పడనున్న ఈ సమయంలో రాజకీయ ఖైదీలందరినీ విడుదల చేయాలనీ, కేసులను ఎత్తివేయాలనీ, వారంట్లను రద్దుచేయాలనీ యీ మహాసభ ప్రభుత్వాన్ని కోరుతున్నది.

ఆంధ్ర-తెలంగాణా ప్రాంతాల్లో వివిధ ప్రజాపోరాటాల్లో పాల్గొన్నకారణంగా శిక్షింపబడిన కార్యకర్తలందరినీ విడుదలచేయాలనీ, నడుస్తున్న కేసులను ఎత్తివేయాలనీ ఈ మహాసభ ప్రభుత్వాన్ని కోరుతున్నది.

### జనరల్ ఎన్నికల నిర్వహణ

#### చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌తో రాష్ట్రాధికారుల చర్చలు

కలకత్తా, జూలై 2

తూర్పు ప్రాంతాలకు చెందిన ఆరు రాష్ట్రాల ప్రధాన ఎలక్టోరల్ అధికారులు నేడిక్కడ జనరల్ ఎన్నికలను గురించి చీఫ్ ఎలక్షన్ కమిషనర్ అధికారులతో చర్చలు జరిపారు. ఈ సమావేశానికి చీఫ్ ఎలక్షన్ కమిషనర్ శ్రీ సుకుమార్ సేన్ అధ్యక్షతవహించారు. వివిధ రాష్ట్రాలను ఎదుర్కొంటున్న సమస్యలనుగురించి ఈ సమావేశంలో చర్చించారు.

ఆతర్వాత శ్రీ సేన్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, ఎన్నికల కార్యక్రమం రాష్ట్రాల పునర్నిర్మాణంపై ఆధారపడుతుందన్నారు. కొత్త రాష్ట్రాలు నవంబరులో ఏర్పడినప్పటికీ ఫిబ్రవరి ప్రథమార్ధభాగంలో ఎన్నికలజరపడం సాధ్యమవుతుందన్నారు. రవాణా సౌకర్యాలు, వాతావరణం, పంటలకోత మున్నగు విషయాన్నింటి దృష్ట్యా ఆకాలం ఎన్నికలకు అనుకూలంగా వుంటుందన్నారు.

### బొంబాయి రేవు కార్మికులపై కాల్పులు

బొంబాయి, జూలై 2

బొంబాయి హార్బర్ ప్రాంతంలో రేవు కార్మికులపై పోలీసులు ఒక కాండ్రు కాల్పులు జరిపారు. ఎవ్వరికీ హానికలగలేదంటున్నారు.

ఆప్రాంతంలోనున్న ఒకహోటల్ యజమాని రేవు కార్మికుల చర్యలను గురించి పోలీసులకు తెలియజేస్తున్నాడనే అభిప్రాయంతో కొంతమంది కార్మికులు ఆ హోటలు పై రాళ్ళు రువ్వారని, అంతట తామ కాల్పులు జరిపామని పోలీసు వంటున్నారు. ముగ్గురు కార్మికులను అరెస్టు చేశారు.

### భారతదేశ సైన్యం సుసమర్థమైనదే

#### ఎటువంటి పరిస్థితులనైనా తట్టుకోగలదని రక్షణ మంత్రి శ్రీ కట్జూ విశ్వాసం

శ్రీనగర్, జూలై 2

వీక్షణంలో పరిస్థితులు ఎటునుండి ఎటువచ్చినా తట్టుకోగలశక్తి భారత సైన్యాలకున్నదని నేడిక్కడ పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ రక్షణశాఖామంత్రి శ్రీ కె. ఎన్. కట్జూ అన్నారు.

పాకిస్తాన్‌కు అమెరికా ఇస్తున్న ఆయుధాలను గురించిన ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఆయన ఇల్లా అన్నారు:

"మనమూ అంత వెనుకబడిపోయి లేము మన ఆయుధ కర్మాగారాల్ని మనమూ పెంచుకొంటున్నాము. సాధారణాయుధాలను మనకు కావలసిన వానిని మనమే తయారు చేసుకోవాలని మన ప్రయత్నం. అయినా కానీ, మనశాంతిని కోరుకుంటున్న దేశం. మనప్రధానీ, ప్రభుత్వమూ, ప్రజలూ కూడ శాంతినే వాంఛిస్తున్నారు. అయినా ఏకారణం పరిస్థితులు పరిణమించినా తట్టుకోగలిగేటట్లు తయారుగానే వున్నాము."

పంచశీల సిద్ధాంతాలపట్ల భారతదేశం నామమాత్రంగానైనా తన సైన్యాలను తగ్గించుకొంటుందా అన్న ప్రశ్నకు ఆయన ఇల్లా అన్నారు:

"మన దేశ వైశాల్యాన్ని పట్టి చూస్తే మన సైన్యాలు చాల తక్కువ. మన దేశంలో మన పరిస్థితి అంత బాగుండలేదు. రెండు వైపుల సరిహద్దుల్ని కాచుకోవాలి. దేశంలో శాంతిని నిలుపుకోవాలి. మన దేశాల మధ్య పెద్ద బరువేవుంది."

వచ్చే అయిదేళ్ళలో రక్షణ సైనికుల వసతికోసం ప్రభుత్వం 40 కోట్ల రూపాయలను ఖర్చుచేస్తుం దన్నారు.

### భారత ప్రభుత్వ దిగుమతి విధానం

#### దిగుమతి వ్యాపారుల సంఘాధ్యక్షుని అభినందన

బొంబాయి, జూలై 2

భారత ప్రభుత్వం ప్రకటించిన కొత్త దిగుమతుల విధానం చాల బాగున్నదనీ, దేశంలో పారిశ్రామికాభివృద్ధి శీఘ్రంగా జరగడానికి కనబాగా తోడ్పడుతుందనీ అఖిలభారత దిగుమతి వ్యాపారులసంఘ అధ్యక్షులు శ్రీ కాంతిలాల్ ఎం. షా ఒకప్రకటన చేశారు.

అయితే దేశంలో ఇప్పుడు జరుగుతున్న ఉత్పత్తిని దృష్టిలో పెట్టుకొని దిగుమతుల నిబంధనలు నిర్బంధాలు పెట్టడంకాక ఎప్పుడో ఉత్పత్తి అయ్యే అవకాశం వుందని కొన్ని సరకులనుగురించి ప్రభుత్వం ఆలోచించడం బాగా తీరవన్నారు.

### బెల్‌గ్రేడ్‌కి రాధాకృష్ణరాక

బెల్‌గ్రేడ్, జూలై 2

భారత ఉపాధ్యక్షులు డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణన్ విమానంలో నేడు యుగోస్లావియా రాజధాని బెల్‌గ్రేడ్ చేరుకున్నారని యుగోస్లావియా వార్తా సంస్థ 'టాన్యుగ్' తెలిపింది.

పోలెండ్, జెకోస్లోవేకియా, సోవియట్, రుమేనియా, బల్గేరియా దేశాలను సందర్శించుకొని ఆఫ్రికా వెళ్తూ ఆయన యుగోస్లావియా వచ్చారు.

యుగోస్లావియా నుండి ఆఫ్రికా వెళ్ళి వైగిరియా, టాంగన్యికా, ఉగాండా, జాంజిబార్‌లలో ఆయన పర్యటిస్తారు.

### కేంద్ర కాంగ్రెసు ఎన్నికల కమిటీ

#### మరో అయిదు ప్రదేశ్ కమిటీలకు ప్రతినిధుల పేర్ల ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 2

వచ్చేజనరల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను నిర్ణయించే విషయంలో సహాయపడేందుకు కేంద్ర కాంగ్రెసు ఎన్నికల కమిటీ మరో అయిదు ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలకు తన ప్రతినిధులను ప్రకటించింది.

ఏడు ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలకు తన ప్రతినిధులను గత శుక్రవారం నాడే ప్రకటించింది.

ఇప్పుడు ప్రకటించిన ప్రతినిధుల పేర్లు యివి:

మహారాష్ట్ర: జగజీవన్ రామ్, అతుల్యఘోష్.

పంజాబు: గుల్జారీలాల్ నందా, అజిత్ ప్రసాద్ జైన్, సతీష్‌చంద్ర.

ఉత్కళ: డాక్టర్ బి. పి. రాయి, మహేంద్రమోహన్ చౌదరి, కుంజిలాల్ దూబే.

విదర్భ: అవిదాలీ, ఎ. ఎమ్. థామస్.

పశ్చిమ బెంగాల్: కె. పి. మాధవన్ నాయర్, డాక్టర్ శంకర్ లాల్ శర్మ.

ఇంతకుముందు బాగపూర్ ప్రదేశ్ కాంగ్రెసుకు ప్రతినిధిగా నియమించబడిన శ్రీ కుంజేంద్ర మోహన్ ఘోష్‌ను మరొకచోట పనిచేయమని కోరుతూ ఆయన స్థానంలో శ్రీహరిబాబు ఉపాధ్యాయ పనిచేస్తారని ప్రకటించబడింది.

దీనివలన కొన్ని ప్రధానమైన వస్తువులు బజారులో కొరకక ఖరీదులు పెరిగి కొన్ని శక్తుల అభివృద్ధికే ఆటంకం అవుతుందని అయన ప్రకటించారు.

### మరో నౌకా నిర్మాణకేంద్రం స్థాపించే ఉద్దేశం లేదు

#### — కేంద్ర ప్రభుత్వ మంత్రి ప్రకటన

ఎర్నాకులం, జూలై 2

మనదేశంలో రెండవ నౌకా కేంద్రాన్ని స్థాపించే ప్రతిపాదన ప్రభుత్వంవద్ద లేదని, కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయ్ షా నేడిక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో చెప్పారు.

పెద్దరకం నౌకల నిర్మాణానికి విశాఖపట్నంలో ఈ వరకే ఒక నౌకా నిర్మాణ కేంద్రాన్ని స్థాపించామన్నారు. నౌకా నిర్మాణం చాల సాంకేతిక సంబంధమైన విషయమని, దానిని జాతీయ ప్రాతిపదికపై మాత్రమే పరిష్కరించ గలమని అన్నారు.

అందుచేత, స్టీమ్‌లాంచీలు, ఆరకం చిన్నరకం నౌకలను నిర్మించడం మంచిదన్నారు. ఈ విధంగా 500 టన్నుల నౌకలను నిర్మించి నట్లయితే అని లోస్తా రవాణాకు పనికి వస్తాయన్నారు. ఈ దృష్ట్యా చూచినట్లయితే, కొచిన్‌లో పడవల నిర్మాణ కేంద్రం స్థాపించడానికి అవకాశాలున్నవన్నారు. ఎర్నాకులంలోనగల పారిశ్రామికవేత్త ఇలాంటి కేంద్రాన్ని స్థాపించడానికి ముందుకు వస్తే, ప్రభుత్వం అయనకు సహాయం చేస్తుందన్నారు.

### ఉత్తర కొరియా-బల్గేరియా సహకారం

#### ఉభయ ప్రభుత్వాల ప్రకటన

పెకింగ్, జూలై 1

బల్గేరియా-ఉత్తర కొరియాలమధ్య స్నేహ సంబంధాలను, ఆర్థిక, సాంస్కృతిక సహకారాన్ని పెంపొందించవలసిన ఆవశ్యకతను వివరిస్తూ, బల్గేరియా రాజధాని సోఫియాలో ఉభయ ప్రభుత్వాల తరఫున సంయుక్త ప్రకటన జారీచేయబడింది.

కొరియా సమస్య పరిష్కారానికి ఉత్తర కొరియా ప్రభుత్వంచేసిన సూచనను బల్గేరియా ప్రభుత్వం, బలపరిచింది

ఉత్తర కొరియా ప్రధాని కిమ్ఇల్ సుంగ్ నాయకత్వాన సోఫియా వెళ్ళిన ప్రతినిధివర్గానికి, బల్గేరియా ప్రభుత్వ నాయకులకు జరిగిన సంప్రదింపులఫలితంగా ఈసంయుక్త ప్రకటన వెలువడింది.

సాంకేతిక, శాస్త్రీయ సహకారానికి ఒప్పందం చేసుకోడానికి, దీర్ఘకాల వ్యాపార ఒప్పందానికి సన్నాహాలు చేయడానికి ఉభయ ప్రభుత్వాలు అనతికాలంలోనే చర్చలు జరుపుతాయని ఈ ప్రకటనలో తెలిపారు. మరొక ఒప్పందం ప్రకారం బల్గేరియా ప్రభుత్వం కొరియాకు పరికరాలు, ఇతర పరికరాలు సరఫరా చేయడానికి అంగీకరించింది.

అంతర్జాతీయ సమస్యలను ఆయా దేశాల మధ్య సంప్రదింపుల ద్వారా పరిష్కరించాలని ఉభయ ప్రభుత్వాలు అభిప్రాయ పడ్డాయి. పశ్చిమ సామ్రాజ్యవాదులు దేశాల మధ్య ఆర్థిక సాంస్కృతికి సహకారం పెంపొందాలని కూడా తెలిపాయి.

కొరియా శాంతియుత ఏకీకరణ, అంతర్జాతీయ ఉద్రిక్తత తగ్గుదలకు, సూదూర ప్రాచ్యంలో శాంతి రక్షణకు ఎంతైనా తోడ్పడుతుందని విశ్వాసం వెలిబుచ్చారు.

బల్గేరియాలో తమ కార్యక్రమాన్ని ముగించుకుని ఉత్తర కొరియా ప్రతినిధివర్గంవారు అల్బేనియా వెళ్ళారు.

### తిరుపతికి రోజూ వచ్చే యాత్రికులు

#### సగటున ఏడు వేలుంటారని దేవస్థానం ప్రతినిధి వెల్లడి

తిరుపతి, జూలై 2

తిరుపతి రైల్వేస్టేషన్‌కు ఎదురుగా యాత్రికుల సౌకర్యంకోసం ఎనిమిది లక్షల రూపాయల ఖర్చుతో దేవస్థానంవారు నిర్మించుతున్న ధర్మసత్రానికి నేడిక్కడ మంత్రి కళ్లూరి చంద్రమౌళిగారు శంకుస్థాపనచేశారు.

ఈ సందర్భంలో జరిగిన సభలో తిరుపతి దేవస్థానం వ్యవహారాల నిర్వహణాధికారి శ్రీ సి. అన్నారావు మాట్లాడుతూ, తిరుపతిలో యిలాంటి పెద్ద సత్రములు మరో మూడింటిని నిర్మించడం అవసరమన్నారు.

మామూలు రోజుల్లోనే తిరుపతికి సగటున రోజుకు 5000 నుండి 7000 వరకూ యాత్రికులు వస్తున్నారని తెలిపారు.

తిరుపతి దేవస్థానానికి సంబంధించిన దేవాలయాలకు ఏప్రిల్ మాసంలో 2,68,395 రూపాయల ఆదాయం వచ్చింది

శ్రీ వెంకటేశ్వర దేవాలయానికి 2,57,682 రూపాయల ఆదాయం వచ్చింది.

### హిందీ-రష్యన్ నిఘంటువు

#### ప్రచురించడానికి సాహిత్య అకాడమీ వారి నిర్ణయం

న్యూఢిల్లీ, జూలై 3

ఒక సమగ్రమైన హిందీ - రష్యన్ నిఘంటువును ప్రచురించడానికి సాహిత్య అకాడమీ నిశ్చయించుకున్నది. నిఘంటువును శ్రీ డబ్ల్యు. ఆర్. రిషి సమకూర్చారు. అచ్చులో వెయ్యి పుటలకు మించే ఈ నిఘంటువులో 50 వేల పదాలున్నాయి.

శ్రీ రిషి ఢిల్లీ విశ్వవిద్యాలయంలో రష్యన్ భాషా, సాహిత్యాల్లో డిప్లమా పొందిన తరువాత మాస్కో వెళ్లి అక్కడ భారత రాయబార వర్గంలో రెండేండ్ల పాటు పని చేశారు. అక్కడ ఆ రెండు సంవత్సరాల్లోనూ శ్రీ రిషి రష్యన్ భాషను, సాహిత్యాన్ని అధ్యయనంచేశారు. పుష్కిన్ వ్రాసిన 'గిప్సీ' అనే గ్రంథాన్ని ఆయన హిందీలోకి అనువదించారు. "రూపీలోక్ సాహిత్య" అనే పేరుతో రష్యన్ జానపద సాహిత్యాన్ని గురించి శ్రీ రిషి ఒక గ్రంథాన్ని రచించారు.

ఇప్పుడాయన తయారు చేసిన హిందీ-రష్యన్ నిఘంటువు వ్రాత ప్రతిని రష్యన్, హిందీసాహిత్యవేత్తలు కొందరు సరిచూస్తున్నారు. ఆపని పూర్తికాగానే 1957 లోనే నిఘంటువును సాహిత్య అకాడమీవారు ప్రచురిస్తారు.

పుదుచ్చేరిలో నవ మహోత్సవాలకు ఆదివారంనాడు శ్రీ కేవల్ సింగ్ ప్రారంభోత్సవం జరిపారు.

### భారతదేశ సైన్యం

#### మనదేశంలో పరిస్థితి అంత బాగుండలేదు

ఎర్నాకులం, జూలై 2

మనదేశంలో పరిస్థితి అంత బాగుండలేదు. రెండు వైపుల సరిహద్దుల్ని కాచుకోవాలి. దేశంలో శాంతిని నిలుపుకోవాలి. మన దేశాల మధ్య పెద్ద బరువేవుంది.

వచ్చే అయిదేళ్ళలో రక్షణ సైనికుల వసతికోసం ప్రభుత్వం 40 కోట్ల రూపాయలను ఖర్చుచేస్తుం దన్నారు.

### శ్రీ కె. హనుమంతయ్యపై అవిశ్వాస ప్రతిపాదన

#### మైసూరు శాసనసభా కాంగ్రెసుపార్టీలో ఐక్యతర్వాటకవ్యతిరేకులయత్నం

బెంగుళూరు, జూలై 3

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ కె. హనుమంతయ్యపై తమకు విశ్వాసం లేదన్న ప్రతిపాదనపై కాంగ్రెసు శాసనసభ్యులు 80 మంది సభ్యులలో 56 గురు సంతకాలు పెట్టడంతో మైసూరు రాజకీయాల్లో అతికీలకమైన పరిస్థితి త్వరలోనే ఏర్పడబోతున్నదని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు.

అయితే యిప్పుడు సంతకాలు పెట్టిన వారంతా సమయం వచ్చేటప్పటికి హనుమంతయ్యకు వ్యతిరేకంగా నోటు చేయక పోవచ్చునని అప్పుడే కొందరు నలుదేవాం వెలిబుచ్చుతున్నారుకూడా.

పార్టీ నాయకునిపై విశ్వాస రాహిత్య తీర్మానాన్ని ప్రతిపాదించేందుకు కాంగ్రెసు శాసనసభ్యులు సమావేశమవుతారని తెలుస్తోంది.

పార్టీలో వచ్చిన ఈపరిణతికి తమ ప్రధాన కారణం శ్రీ హనుమంతయ్య వ్యవస్థాపకుడు రాష్ట్రనిర్మాణానికి అడ్డుపడుతుందేమోనని అంటున్నారు. కర్ణాటకరాష్ట్ర నిర్మాణానికి మైసూరులాంటి కొంతమంది మంత్రులు కూడా వ్యతిరేకంగా వున్నారు.

అక్టోబరులో మైసూరు శాసనసభా కాంగ్రెసుపార్టీలో ఇతరకన్నడ శాసనసభ్యులుకూడా చేరబోతున్నారు. అందువలన ఈ లోపుగా శ్రీ హనుమంతయ్యపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించి కొత్త నాయకుని ఎన్నుకోవాలని కొంతమంది ఆలోచిస్తున్నారని తెలుస్తోంది.

రేపు బుధవారంనాడే బెంగుళూరులో మైసూరు ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం సమావేశం కావలదని తెలుస్తోంది.

### ట్రక్కు ప్రమాదంలో ఇద్దరి మరణం

బొంబాయి, జూలై 3

నిన్నరాత్రి ఉత్తర బొంబాయిలో పనాజీ అనేచోట, ఒక ట్రక్కు గోడకు గుద్దుకోవడంవల్ల ఇద్దరు జనం పోయారు. నలుగురు గాయపడ్డారు.

ఒక ఓవర్ బ్రిడ్జిపై ట్రక్కు నడుస్తుండగా, డ్రయివరుకు కంట్రోలు తప్పిందని పోలీసులంటున్నారు. చనిపోయినవారు నడుస్తున్నవే, లేక రోడ్డుపై కూర్చునివున్నవే స్పష్టంగా తెలియలేదు. డ్రయివరును అరెస్టుచేసి, విచారణ చేశారు.

### పాతావరణం

మద్రాసు, జూలై 3

జూలై 5 వ తేదీ ఉదయంవరకూ సూచన:

శ్రీకాకుళం, విశాఖపట్టణం, ఉభయగోదావరి జిల్లాల్లో స్థానికంగా భారీవర్షాలు పడవచ్చును. ఆ తరువాత రెండు రోజుల్లోనూ ఆంధ్రదేశంలోని కోస్తాప్రాంతంలో వర్షాలుకురుస్తాయి.

### అణ్వాయుధ ప్రయోగ విరమణకు భారతదేశ కృషి

#### నిరాయుధీకరణ సంఘ సమావేశంలోకొనసాగలదు

ఐ. రా. స. కార్యాలయం, జూలై 2

అణ్వాయుధ పాటవ పరీక్షా ప్రయోగాలను పూర్తిగా నిలిపివేయించేందుకు రేపటి నుండి ప్రారంభం కానున్న ఐ. రా. స. నిరాయుధీకరణ సంఘ సమావేశంలో భారత ప్రతినిధి పట్టుదలతో కృషి చేస్తారని తెలుస్తోంది.

ఈ సమావేశంలో పాల్గొనేందుకు కృష్ణమీనన్ ఒకవారంలోగా లండనునుండి న్యూయార్కు వస్తారట. భారత ప్రభుత్వపు దృక్పథాన్ని ఆయన వివరించి, నిర్దిష్ట ప్రతిపాదనలు చేస్తారట.

### మావోకి టిబెట్ నాయకుల శపథం

#### తమ రాష్ట్రాన్ని త్వరలోనే స్వపరిపాలకరాష్ట్రం చేస్తామని

హాంకాంగ్, జూలై 2

తమరాష్ట్రాన్ని సుస్థిర నికటభవిష్యత్తులో స్వపరిపాలక రాష్ట్రంగా రూపొందిస్తామనిశపథంచేస్తూ టిబెట్ నాయకులు దలైలామా, పాంచెన్ లామాలు మావో-సే-టుంగ్‌కి నిన్న ఒక తంతివార్త పంపారు.

సైనికకమ్యూనిస్టు పార్టీ వార్షికోత్సవం సందర్భంలో వారు ఈ తంతి వార్తలు పంపారు.

తమ రాష్ట్రాన్ని స్వపరిపాలక రాష్ట్రంగా రూపొందించడం త్వరలోనే పూర్తి చేస్తామన్నారు.

టిబెట్‌ని స్వపరిపాలకరాష్ట్రంగా రూపొందించడానికి ఇటీవల ఒక ప్రత్యేక ప్రజాప్రతినిధుల సభ ఏర్పడిన విషయం పాఠకులకు విదితమే.

### కెనడాలోని భారతీయుల గోడు

#### ప్రధాని సెంట్రోకు ఫిర్యాదు

విక్టోరియా, జూలై 2

కెనడాలోని భారతీయులపట్ల ప్రభుత్వం వివక్షత చూపుతున్నదని ఫిర్యాదుచేస్తూ కెనడాలోని భారతీయ సంఘ కార్యదర్శి శ్రీ కె. గ్రేవెయిర్స్, కామన్వెల్త్ ప్రధానుల సమావేశంలో పాల్గొనబోయే భారత ప్రధాని నెహ్రూకీ, కెనడా ప్రధాని లూయీ సెయింట్ లారెంట్‌కీ లేఖలు పంపారు. కెనడా ప్రభుత్వపు ఈ వివక్షతా ధోరణి కెనడా పౌరులుగా భారతీయుల హక్కులకు పూర్తిగా భంగకరం అని ఆయన అన్నారు.

కామన్వెల్త్‌లోని ఇతర దేశాల్లో నివసిస్తున్న కెనడా వారికి తమ తమ బంధువులను తెచ్చుకునే సౌకర్యం ఉన్నదనీ, కాని కెనడాలోని భారతీయులకు ప్రభుత్వం ఈ సౌకర్యాన్ని నిరాకరిస్తున్నదనీ తెలిపారు.

1956 జూలై 4 బుధవారం
దుర్ముఖినామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ
ఏకాదశి రా. 10-36
భరణి సా. 4-13

విశాలాంధ్ర

బుధవారం 4-7-56

## లంకలోని సైనిక స్థావరాల రద్దు

లంకలోని తన సైనిక స్థావరాలను రద్దు చేసుకోవటానికి బ్రిటన్ అంగీకరించిందన్న వార్త సింహళ ప్రజలకు మాత్రమే గాక భారతీయులకు సైతం సంతృప్తిని కలిగించగలదు.

లంకలో ఈమధ్య జరిగిన ఎన్నికలలో, సామ్రాజ్యవాద అనుకూల పార్టీ ఏన కోటెల వాలా పార్టీ ఘోర పరాజయం పొందింది. బ్రిటిష్ సైనిక స్థావరాలను లంకనుండి రద్దు చేసేటట్లు కృషి చేస్తానని వాగ్దానం చేసిన బండార నాయకే పార్టీ ఘన విజయం పొందింది. సింహళ ప్రజలకు ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానం మేరకు బండార నాయకే ప్రభుత్వం సైనిక స్థావరాల రద్దుకై కృషి చేసి విజయం సాధించింది.

1947 లో సింహళదేశం అధినివేశ ప్రతిపత్తిని సంపాదించింది. కాని బ్రిటిష్ సైనిక స్థావరాలు సింహళంలో కొనసాగుతూనే ఉన్నవి. బ్రిటిష్ రాణి చేనియమితుడైన గవర్నర్ జనరల్ సింహళ ప్రభుత్వానికి అధిపతిగా ఉన్నారు.

ఈ పరిస్థితినుండి బైటపడి సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని సాధించాలని సింహళ ప్రజలు ఆందోళన చేస్తూ వచ్చారు. సర్వం సహాధికారాలు గల రిపబ్లిక్‌గా రూపొందాలని సింహళ దేశం వాంఛిస్తున్నట్టు ప్రధాని బండారనాయకే లండన్‌లో చేసిన ప్రకటన ఇదే విషయాన్ని వ్యక్తం చేస్తున్నది. సైనిక స్థావరాల రద్దు విషయంలో విజయం సాధించిన బండారనాయకే ప్రభుత్వం, సింహళ దేశాన్ని రిపబ్లిక్‌గా రూపొందించుటలో కూడా విజయంపొందగలదని ఆశించుదాం.

సైనిక స్థావరాల రద్దుకు బ్రిటన్ అంగీకరించిందని, ఇందుకు సంబంధించిన వివరాలు త్వరలో ఉభయ దేశాల సంయుక్త ప్రకటనలో వెలువడుతాయని బండారనాయకే తన ప్రకటనలో తెలియజేశారు. త్వరలో తాను చైనా, సోవియట్ యూనియన్‌లను సందర్శించగలననికూడా బండారనాయకే అన్నారు. సవరించిన రాజ్యాంగం ఐ. రా. స. లో స్థానం లేకపోవటం శోచనీయమని, ఆసియా, ఆఫ్రికా దేశాల ద్వితీయ మహాసభను కైరోలో జరపాలని కూడా శ్రీ బండారనాయకే అన్నారు.

ఓడిపోయిన కోటెలవాలా ప్రభుత్వానికి నేటి ప్రభుత్వానికి గల వ్యత్యాసం ఈ సందర్భంలో ప్రస్తావించవలసి ఉంటుంది.

గత సంవత్సరం, మే నెలలో బాండుంగ్‌లో జరిగిన ఆసియా, ఆఫ్రికా దేశాల మహాసభ సందర్భంలో, నాటి సింహళ ప్రధాని కోటెలవాలా ఆసియా దేశాల స్వాతంత్ర్య ప్రయోజనాలకు విరుద్ధంగాను, అమెరికన్ సామ్రాజ్యవాదులకు అనుకూలంగానూ సింహళ దేశ ప్రతిష్ఠకే భంగం కల్గేటట్టు ప్రవర్తించారు. అట్టి అప్రతిష్ఠాకరమైన విధానాలనుసరించిన ఫలితంగానే కోటెలవాలా ఎన్నికలలో ఓడిపోయారు.

నేటి ప్రధాని బండారనాయకే సింహళ స్వాతంత్ర్య గౌరవాలను పటిష్టంచేసే విధానాన్ని చేపట్టడం హర్షనీయం, సోవియట్, చైనా తదితర సోషలిస్టు దేశాలతో ఘనిష్ఠ సంబంధాలను ఏర్పరచుకొనుటద్వారా సింహళ ఆర్థిక విధానం అభివృద్ధి కాగలదు. బండారనాయకే ప్రభుత్వం త్వరలో అందుకు పూనుకోగలదని ఆశించుదాం.

భారత దేశానికి పొరుగు దేశమైన సింహళం సంపూర్ణ స్వాతంత్ర్య పథంలో ముందడుగు వేస్తున్నందుకు, సింహళ ప్రజలకు భారత ప్రజలు తమ శుభాకాంక్షలు అందజేస్తారు. సింహళ భారత ప్రభుత్వాలు, ఉభయులకు సంబంధించిన కాండిశీక సమస్య వంటి ఇతర సమస్యలనుకూడా సంతృప్తికరంగా పరిష్కరించుకోగలవని ఆశించుదాం.

## మెడ్యాల్డ్ తరగతులుగా విముక్త జాతుల గుర్తింపు

### ప్రభుత్వ పరిశీలనలో వుందని లచ్చన్నగారి ప్రకటన

కర్నూలు, జూలై 2

విముక్త జాతులను కూడా మెడ్యాల్డు తరగతులుగా గుర్తించడం అవసరమా అనే విషయం ప్రభుత్వ పరిశీలనలో వుందని, మంత్రి శ్రీ గౌతు లచ్చన్నగారు ఆంధ్ర వాల్మీకుల ద్వితీయ మహాసభలో ప్రారంభోపన్యాసమిస్తూ తెలియజేశారు.

ఈ మహాసభ జూలై 31 న ప్రొద్దాటూరులో జరిగింది. సభను ప్రారంభిస్తూ శ్రీ లచ్చన్నగారు విముక్త జాతుల సలహా సంఘాన్ని ప్రభుత్వం నియమించిందని, ఇది విశాఖపట్టణంలో జూలై 4 వ తేదీన ప్రప్రథమంగా సమావేశమవుతుందని చెప్పారు. విముక్త జాతులను మెడ్యాల్డ్ తరగతులుగా గుర్తించాలనే విషయం ప్రభుత్వపరిశీలనలో వుందన్నారు. విముక్తజాతుల సలహా సంఘాన్ని, వెనుకబడినజాతుల సలహా సంఘాన్ని సంప్రదించి ప్రభుత్వం ఒక నిర్ణయానికి వస్తుందన్నారు.

వెనుకబడిన జాతుల విచారణ సంఘం నివేదికను ప్రభుత్వం ప్రచురించలేదన్న విషయాన్ని ప్రస్తావించి ఈ నివేదికను అమలుజరిపే విషయాన్ని కేంద్రప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. రాష్ట్రాలతో సంప్రదించి కేంద్రప్రభుత్వం ఈ విషయమై త్వరలోనే తుదినిర్ణయం చేయగలదన్నారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ యం. శేషన్నగారు, ఇండియాలో కులాలమూలంగా ఎక్కువ తక్కువలు ఏర్పడుతున్నవని, వాటిని రూపుమాపడం ప్రథమ సమస్య అని అన్నారు.

విముక్త జాతులకు ప్రభుత్వ ఉద్యోగాలలో తగు స్థానం ఇవ్వాలని, ఆంధ్ర, వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల సెనేట్, సిండికేట్‌లలో వారికి స్థానం ఇవ్వాలని ఈయన కోరారు. వాల్మీకులను ప్రభుత్వం మెడ్యాల్డ్ జాతులుగా గుర్తించకపోవడం అన్యాయమంటూ, హరిజనులకు వారికి, చాల విషయాలలో సామ్యముందన్నారు. (వి. వి)

## ఈజిప్ట్ సైనికులపై ఇజ్రాయల్ ఆరోపణ

జెరూసలమ్, జూలై 2

ఈజిప్ట్ - ఇజ్రాయల్ సరిహద్దుపై గాజా ప్రాంతంలో ఒకచోట ఈజిప్ట్ సైనికులు ఇజ్రాయల్ బురుజులపై కాల్పులు సాగించారని ఇజ్రాయల్ అధికారులు అంటున్నారు. ఇజ్రాయల్ పక్షంవారు మాత్రం తిరిగి కాల్పులు సాగించలేదట.

## బడ్జెట్‌కు ముందుగా వెల్లడైతే ఆర్థికమంత్రి వెంటనే రాజీనామా ఇవ్వవలసిందే

### పెప్సు విచారణసంఘ స్పష్టీకరణ

పాటియాలా, జూలై 2

బడ్జెట్ ప్రతిపాదనలను సభ్యులకు సమర్పించడానికి ముందుగానే పత్రికలకు అందజేసే పద్ధతి తప్పు సాంప్రదాయమని గత మార్చిలో పెప్సు రాష్ట్ర బడ్జెట్ బయటపడిన సమస్యను విచారించడానికి నియమించబడిన గ్యాన్‌చంద్ కమిటీ తన నివేదికలో అభిప్రాయాన్ని వెలిబుచ్చింది.

అయిదుగురు సభ్యులతో ఏర్పడిన ఈ కమిటీలో యిద్దరు మెజారిటీ నివేదికతో విభేదించుతూ బడ్జెట్ బయటపడటానికి ఆర్థికమంత్రిదే బాధ్యతని తెలిపారు.

బడ్జెట్ రహస్యాలు బయటపడినందున శాసనసభలో సభాహక్కులకు భంగం జరిగిందనే తీర్మానం ప్రతిపాదించబడినమీదట ఈ కమిటీని ఏర్పాటు చేశారు.

ఆ కమిటీ తన నివేదికలో యింకా యిలా పేర్కొన్నది :

బడ్జెట్ రహస్యాలు తొలవలన బయటపడకపోయినప్పటికీ బడ్జెట్‌కు గల పవిత్రత దృష్ట్యా, పార్లమెంటరీ సాంప్రదాయాల దృష్ట్యా ఆర్థికమంత్రి తన పదవికి వెంటనే రాజీనామా యిచ్చి వుండవలసింది

ఈ విషయంలో ఆర్థిక మంత్రికి సరియైనసలహా యివ్వని ఆర్థికశాఖా కార్యదర్శిపై చర్యతీసుకోవలసివుంది. అయితే ఆయనపై ఎలాంటి చర్యతీసుకోవాలన్న విషయాన్ని రాష్ట్రప్రభుత్వానికి వదలివేస్తున్నాం.

ఆర్థికశాఖ కార్యదర్శి బడ్జెట్ ప్రతిపాదనలను ముందుగా పత్రికలకోసం యిచ్చినప్పటికీ పి. టి. ఐ. వార్తా సంస్థ డైరెక్టర్ ఈవార్తను ప్రసారం చేసేటప్పుడు ఈవార్తను ఫలానా సమయానికి ముందు ప్రకటించరాదనే ఆంక్షను పెట్టివుండవలసింది.

అసలు పత్రికలవారి కొక్కిడికి లోనై ఆర్థిక కార్యదర్శి బడ్జెట్ ప్రతిపాదనలను వారికి యిచ్చివుండవలసిందికాదు.

మెజారిటీ సభ్యుల అభిప్రాయాలలో విభేదించుతూ సర్దార్ ఆత్మ సింగ్, లంగేర్ సింగ్‌గార్లు వేరే అభిప్రాయాన్ని వ్రాశారు.

అందులోవారు ఆర్థికమంత్రి వెంటనే రాజీనామా యివ్వాలని కోరారు. అలాగే ఆర్థికశాఖ కార్యదర్శిని ఆపదవి నుండి వెంటనే తొలగించాలని సిఫారసు చేశారు.

## కాంబోడియా తాటస్థ్యం

### అన్నిదేశాలూ గుర్తించి గౌరవించాలని రాజు విజ్ఞప్తి

ఫ్నాంపెన్, జూలై 2

తన దేశపు తాటస్థ్యాన్ని ప్రపంచ దేశాలన్నీ గుర్తించి, గౌరవించాలని కాంబోడియా రాజు నేడు జాతీయ శాసనసభ కొత్త సమావేశాన్ని ప్రారంభిస్తూ అన్నారు. "కాంబోడియా తాటస్థ్యం పటిష్ఠంకావాలంటే అన్ని దేశాలూ దానినిగుర్తించడం అవసరం. తటస్థ విధానాన్ని అనుసరిస్తున్నందుకు కొన్ని పశ్చిమ దేశాలూ, ఆసియా దేశాలూ కాంబోడియాను ఇదివరకే అభినందించాయి" అని ఆయన అన్నారు.

కొన్ని విదేశాలు అవలంబించిన వైఖరి ఫలితంగా ప్రారంభంలోకొన్ని చిక్కులు కలిగాయనీ, కాని ఇప్పుడా ఇబ్బందులు తొలగిపోయాయనీ అన్నారు.

## కాశ్మీర్ సమస్యపై ఇండొనేషియా వైఖరి

కరాచీ, జూలై 2

ఇండొనేషియా అధ్యక్షుడు డాక్టరు సోకర్నో తన అమెరికా, యూరప్ దేశాల పర్యటనను ముగించుకొని స్వదేశం తిరిగి వెళ్తూ నేడు కరాచీలో రెండు గంటలసేపు ఆగారు

పాకిస్తాన్ అధ్యక్షుడు మేజర్ జనరల్ ఇస్కందర్ మీర్జా, మంత్రి వర్గ సభ్యులూ, వివిధ దేశాల రాయబారులూ విమానాశ్రయంలో సోకర్నోకి స్వాగతమిచ్చారు. తరువాత సోకర్నో మీర్జా భవనానికివెళ్ళి అక్కడ కొద్ది సేపు గడిపారు.

సోకర్నో వెంట ఇండొనేషియా విదేశాంగమంత్రి రోజ్లాన్ అబ్దుల్‌గని కూడా ప్రయాణం చేస్తున్నారు. కాశ్మీర్ సమస్యను గురించి విలేఖరులు ఈయనను అనేక ప్రశ్నలడిగారు. "కాశ్మీర్ సమస్య శాంతియుతంగా పరిష్కారం కావాలనేదే ఇండొనేషియా అభిలాష" అని ఆయన అన్నారు. అంతకుమించి ఆయన మరేమీ చెప్పనిరాకరించారు. కాశ్మీర్‌లో జనవాక్య నిర్ధారణ జరిపించడాన్ని ఇండొనేషియా బలపరుస్తుందా అని విలేఖరులు అడిగిన ప్రశ్నకు ఆయన జవాబేమీ చెప్పలేదు

ఇండొనేషియాకు ఆర్థికసహాయం అందజేసేందుకు సోవియట్ తన సంసిద్ధతను తెలిపినమాట నిజమే అని ఆయన అన్నారు. రాజకీయమరతులు లేని సహాయం ఎవరుచేసినా స్వీకరించేందుకు ఇండొనేషియా సిద్ధమే అన్నారు.

ఈ సందర్శనాంతంలోగాని, వచ్చే సంవత్సరారంభంలోగాని సోకర్నో పాకిస్తాన్‌లో సుమారుద్వారక పర్యటనకు రావచ్చునని కూడా ఆయన తెలిపారు.

## ఆసియా సోషలిస్టుల మహాసభ

### నవంబరులో బొంబాయిలో

న్యూఢిల్లీ, జూలై 2

ఆసియా సోషలిస్టుల ద్వితీయ మహాసభ నవంబరు మాసంలో బొంబాయిలో జరపడానికి నిశ్చయించారు

మహాసభకు తగిన ఏర్పాట్లు చేసే విషయమై చర్చించి ఆహ్వాన సంఘాన్ని నిర్మించేందుకు ప్రజా సోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం ఈ నెలాఖరులోగా సమావేశమవుతుంది.

## ప్రజా నాట్యమండలి అష్టమ మహాసభ

### ఆగ్రాలో - ఈ డిసెంబరులో

న్యూఢిల్లీ, జూలై 2

భారత ప్రజానాట్యమండలి అష్టమ మహాసభను డిసెంబరు 23 నుంచి జనవరి 1 వరకు ఆగ్రాలో జరపాలని ప్రజా నాట్యమండలి కార్యవర్గం సమావేశమై తీర్మానించింది.

మహాసభకు వేయిమంది ప్రతినిధులు, ప్రేక్షకులు వస్తారని అంచనా వేశారు. ప్రజా నాట్యమండలి ప్రజాళికను, నిబంధనావళి ముసాయిదాను చర్చిస్తారు. నృత్య, నాట్య సంగీత శాస్త్రాల సమస్యలను చర్చించేందుకు వేర్వేరు ఉపసంఘాలను నియమిస్తారు. ఈ ఉపసంఘాలలో పాల్గొనవలసిందిగా వివిధ రాష్ట్రాల నుండి ప్రముఖ కళాకారులను అభ్యర్థిస్తారు.

మహాసభ జరిగే ఎనిమిది రోజులలోనూ రాత్రిపూట ఉత్సవాలుంటాయి. జానపద నృత్య గాన ప్రదర్శనలుంటాయి. ప్రతిప్రధానమైన భాషలో ఒక నాటకం వుంటుంది. హిందీలో నాటికలుంటాయి సాంప్రదాయ సంగీత సభలు, కవి సమ్మేళనం, ముషాయిరాలు వుంటాయి.

ఆయా రాష్ట్రాలలో ఉత్సవాలను జరిపి, ఈ మహాసభలో ప్రదర్శించవలసిన నాటకాలను ఎన్నుకుంటారు

1816 నాటకి ప్రదర్శనాల నాట్యాన్ని రద్దుచేయాలని ప్రభుత్వాన్నికోరుతూ, పార్లమెంటు సభ్యులకు ఒక మెమొరాండమును సమర్పించాలని ప్రజా నాట్యమండలి కార్యవర్గం నిర్ణయించింది. ఈ మెమొరాండమును కూడా ఆమోదించారు

ప్రజానాట్యమండలి ప్రచురించుతున్న "అభినయ" పత్రికను అభివృద్ధి చేయాలని నిశ్చయించారు ఈ పత్రిక హిందీలో ఆగ్రా నుంచి వెలువడుతోంది.

## సోషలిస్టు వ్యవస్థలో అవసరాలు - సరఫరా

### స్టాలిన్ సూత్రీకరణపై సమీక్ష విమర్శ

మాస్కో, జూలై 1

సోషలిస్టు వ్యవస్థలో అవసరాలకన్న సరకుల సరఫరా ఎప్పుడూ హెచ్చుగానే వుండాలని స్టాలిన్ చెప్పిన సూత్రం సరియైనది కాదని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రికలలో ఒకటైన 'పార్టీ జీవితం' నేడు ఖండించింది.

సోవియట్ ఆర్థిక ప్రణాళికా రచయితలు ఈ సూత్రాన్ని సర్వసాధారణంగా అనుసరించారనీ, ఇది "సిద్ధాంత రీత్యా అధారరహితమే కాకుండా, ఆచరణలో చాల ప్రమాదకరమయిన పొరపాట్లకు దారితీసేదికూడా" అనీ ఈ పత్రిక విమర్శించింది.

ఈ సూత్రమే నిజమయినట్లయితే, "సోషలిస్టు వ్యవస్థలోని ఉత్పత్తిసాధనాలు ప్రజాసామాన్యం అవసరాలను పూర్తిగా తీర్చవలవు" అని నిర్ధారణ చేసుకోవలసి వస్తుంది అని ఆపత్రిక వారించింది.

"అంతేకాదు. జీవితావసర సరకుల విషయంలో ప్రజల అవసరాలను పూర్తిగా తీర్చడంలో ఇప్పుడు మనకున్న తాత్కాలిక ఇబ్బందులన్నీ కూడా సోషలిస్టు వ్యవస్థలో తప్పని సరిగా వచ్చితీరవే" అని కూడ నిర్ణయించుకోవలసి వస్తుందని విమర్శించింది.

"ఇటువంటి భావాలు మార్క్సిజం-లెనినిజంలకు విరుద్ధమయినవి. కిర్మ వాదానికీ, నిస్సత్తువకూ ఈ భావాలు దారితీస్తాయి. తమ తమ చేతకానితనాన్ని కప్పిపుచ్చుకోడానికి ఈ భావాలు కొంతమంది అసమర్థులయిన నిరంకుశాధికారులకు సాధనాలుగా కూడా ఇటువంటి భావాలు ఉపయోగపడగలవు.

"నానాటికీ పెరుగుతూన్న ప్రజా వాంఛలను ఇంకా ఎక్కువగా తీర్చడానికి మనపార్టీ, ప్రభుత్వమూ ఇంత తీవ్రంగా కృషిచేస్తున్న ఈ రోజుల్లో ఈ సూత్రం మరింత నష్టదాయకం" అని ఆ పత్రిక ఖండించింది.

## "మానవుడు! ఎంత ఉత్కృష్టమైనపదం!"

### గోర్కీ రచనలపై రష్యన్ భాషా శాస్త్రవేత్త ఎస్. కషార్‌స్కీ సమీక్ష

"మన భూమిమీద మానవుడుగా ఉండడంకంటే అద్భుతమైనదేదీలేదు." ఇవి మహా రచయిత మాక్సిం గోర్కీ మాటలు. ఆయన తన జీవితమంతా, నిజమైన మానవునికోసం, సువర్ణాక్షరాలలో లిఖింపదగిన మానవునికోసం ఆస్తిపాస్తుల శృంఖలాలూ, సంకుచిత స్వార్థపరత్వములేని మానవునికోసం, విలువైన వస్తువులన్నిటి సృష్టికర్త కోసం, తన సోదర మానవులపట్ల ప్రేమతో, కరుణతో ఊడిన విశాల హృదయుల నిజమైన మానవతావాది అయిన మానవునికోసం పోరాడారు.

రచయితగా తన జీవితం ప్రారంభమైనప్పటి నుండీ, "మకార్ చుద్రా" (1892) లో గోర్కీ రాద్దా, లోయకో అనే అందమైన, ధైర్యవంతులైన దంపతులను చిత్రించారు. వారు పరస్పరం గాఢంగా ప్రేమించుకున్నప్పటికీ వారికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ప్రధానమైన వయాయి. మూడేళ్ల తరవాత "వృద్ధ స్త్రీ ఇజెర్గిల్" అనే కథానికలో ఆయన లోయకో, రాడ్డాలకంటె ఉన్నతమైన, ఒక నిజమైన మానవుని అద్భుతరూపాన్ని సృష్టించారు. ఈ తిడే, ప్రజలిప్పటికీ చెప్పుకునే డాంకో. ఇతడు తన ప్రజల సౌఖ్యానికై తన ప్రాణాలనుత్యాగంచేశాడు. అతడు ప్రజలపట్ల ప్రేమతో తొణికిసలాడుతున్న తన గుండెలను చీలికి నుండి సూర్యాతప సంశోభితమైన పచ్చటి మైదానానికి వారిని నడిపించడంకోసం చీల్చి వైకెత్తినాడు. డాంకో యొక్క ఉదాత్త గుణాలు లారా పాత్రిముందు స్పష్టంగా కనబడేటట్టు చేయబడింది. లారాది కూడా గట్టిమైన వ్యక్తిత్వమే. కాని లారా ఒక స్వార్థపూరితుడైన నిరంకుశుడు. అతడు మానవుడనే పదానికి అర్హుడు కాడు. ప్రజలు అతడిని ఖండించి, శాశ్వతంగా ప్రవాసానికి పంపించారు. "గరుడపక్షిని గురించిన పాట"లో గోర్కీ ప్రజల సౌఖ్యానికై తీవ్రంగా పోరాడే మానవుడిని కీర్తించారు. "వీరుల ఉన్మాదం-అదే జీవిత జ్ఞానం" అన్నారు.

అయితే, యీభూమిమీద అత్యంత ఉపయోగకరమైన వారూ, ఉదాత్త పురుషుడూ అయిన కష్టజీవికి స్వేచ్ఛను సాధించిపెట్టే జెకరు? 1905 తొలి రష్యన్ విప్లవానికి ముందు గోర్కీ దీనికి జవాబిచ్చారు. ఆయన, "ఫిలిస్టయిన్స్" అనే నాటకంలో నిల్ అనే రైతు పైకెత్తి పట్టి స్పష్టించారు. ఆశావాదంతో, జీవితానందంతో, అంతిమ విజయంపట్ల విశ్వాసంతో, ప్రయోజనకరమైన నిర్మాణాత్మక కృషి సాగించాలనే నిత్యాకాంక్షతో నిండిన నిజమైన మానవుని, విప్లవకారియైన కార్మికుడు, కష్టజీవి, యోధుని నూతన రూపమే యిది. "మన భూమిమీద నివసించడం ఎంతో ఆనందదాయకం!" అంటాడు నిల్.

### "మానవుడే సర్వం, సర్వమూ మానవునికోసమే"

ఒక ఏడాది తరవాత "పతితజీవులు" నాటకంలో సేటిన్ అనే పాత్ర, నిజమైన సమభావమూ, హృదయ వీక్షణమూ మూర్తీభవించిన మానవుని గౌరవార్థం గోర్కీయొక్క ప్రఖ్యాతిమైన మాటలను అంటాడు; "మానవునిలో సత్యంమూర్తీభవించింది! మానవుడే సర్వమూను, సర్వమూ మానవునికోసమే! మానవుడు! అది అద్భుతం! అది మహోత్కృష్టమైనపదం! మానవుడు గౌరవానికిఅర్హుడు!" ఆతరువాత ఏడాది 1908లో గోర్కీ "మానవుడు" అనేపద్యం వ్రాశారు. సాహసం, ఆత్మబలం, జ్ఞానం, సృజనాత్మక కృషి మూర్తీభవించిన వానిగా అందులో మానవుడిని చిత్రించారు.

"అమ్మ" నవలలో ఉత్తమోత్తమైన మానవుడు పావెల్, ఆండ్రీ, ఇవనోవిచ్ తదితర వీరోచిత విప్లవకారుల పాత్రలలో చిత్రించబడ్డాడు. వీరు నిరాడంబరులూ, దృఢచిత్తులు, నిర్మలమనస్కులు, ధైర్యశాలురూ అయిన అద్భుత రష్యనులు ఇది ముఖ్యంగా అమ్మ, నిలోవ్నాకు శక్తినిస్తుంది. నిత్య దారిద్ర్యంతో, కష్టాలతో జీవిస్తున్న, అజ్ఞాని అయిన ఈ స్త్రీ, ప్రతివాడికీ, ప్రతిదానికీ అడిసే యీఅమాయిక స్త్రీ ప్రపంచంలోని లక్షలాది స్త్రీలకు సోదరి అయిన ఈమె క్రమక్రమంగా ధైర్యవంతురాలూ, ప్రజల కోసం, వారి స్వేచ్ఛకోసం పోరాడే యోధురాలూ అయింది. నిలోవ్నా వాస్తవ పరిస్థితులను తెలుసుకున్న తరవాత గొప్ప ఆత్మబలం ఆమెలో ఉదయించింది. మహాక్షేత్ర ప్రకృతి సౌందర్యాన్నీ, సంగీతమాధుర్యాన్ని, ముఖ్యాతి ముఖ్యమయినట్టి మానవుని అద్భుత భావప్రపంచాన్ని అర్థం చేసుకోవడం మొదలుపెట్టిందామె. ప్రజలందరపట్ల ప్రేమానురాగాలతో ఆమెహృదయం ఉప్పొంగింది. వారంతా ఆమె బిడ్డలే అయినట్లుగా ఆమెకు సన్నిహితులూ, ప్రేమాస్పదులూ అయారు.

### ప్రజల గొప్పదనాన్ని గుర్తించిన మేధావి

సామ్యవాద విప్లవానికి చాలకాలం ముందే మేధావి గోర్కీ తన ప్రజల గొప్పదనాన్నీ, మహత్తర కార్య సాధనకు వారిలోగల శక్తి సామర్థ్యాలనూ గ్రహించారు. "మరణించిన వాడు" అనే కథానికలో గోర్కీ, లక్షలాది రష్యన్ రైతులను పోలిన వాసిలీ అనే రైతును చిత్రించారు. శ్రమశీలురూ, ఉదాత్త హృదయులూ, నిరాడంబరులు అయిన తన ప్రజల అద్భుత లక్షణాలను వానిలో చిత్రించారు. "సమస్త ప్రపంచానికీ తిండిపెట్టే" రష్యన్ రైతులు గోర్కీ, ప్రకటో ప్రాణాని అంటూ స్తున్న అక్షరీయులు వ్యక్తిగా చిత్రించారు.

### గోర్కీ దాన్ని ప్రకటన సాధించిన గంభీరమైన విశ్వాసం

"రష్యాలో" అనే పేరుతో యీ దశలో వ్రాసిన చాలా కథలు అంతర్జాతీయతా భావంతోనూ, ప్రగాఢ మానవతా భావాలతోనూ కూడి వున్నాయి. కాని అందులో మొదటి కథ "మానవుని జననం" చాల ముఖ్యమైనది. ఇందులో, గోర్కీ అనుభవాలలో ఒకటి కథీకరింపబడింది. వోల్గా ప్రాంతపు రైతు స్త్రీ, తన స్వగ్రామానికి దూరంగా నల్ల-సముద్ర తీరాలలో బిడ్డను కంటుంది. అప్పుడు గోర్కీ మంత్రసాని పని చేయవలసి వచ్చింది. ఈ అద్భుత కళాకారుడు యీ సంఘటనను ఒక గొప్ప పవిత్ర ఘటనగా, భూమిపై జీవితోత్సవంగా చిత్రించారు. ఒక గొప్పజాతి పుత్రుడు, అందమైన, అమూల్యమైన వస్తువులను సృష్టించబోయే ఒక కొత్త కళాకారుడు ప్రపంచంలో అవతరించాడు. గోర్కీ దానికి మానవుడు అనే ఉత్కృష్టమైన పేరు పెట్టేడు.

గోర్కీ వ్రాసిన "ఇటలీ కథలు" అనేవి ఇటాలియన్ ప్రజలను కీర్తిస్తుంది. ఇందులో నిరాడంబరుడైన సోదర రష్యన్ కష్టజీవులవలెనే కనిపించే ఇటలీ సామాన్య కార్మికులు మనకు కన్పిస్తారు. "ఈ అల్పజీవులు పనిచేయదలచినప్పుడు అజేయమైన శక్తిగా వుంటారు. చివరికి యీ అల్పజీవులే తాము కోరే ప్రతిదానినీ సాధిస్తారని నమ్మండి!" అని గోర్కీ ఇటాలియన్లను గురించి వ్రాశారు.

తన జీవితంలో చివరివరకూ గోర్కీ జాతిపేదనూ, అమానుష బలప విధానానికీ వ్యతిరేకంగా పోరాడేడు. ఎందుకంటే సమస్త ప్రపంచ కష్టజీవులూ సంపూర్ణ మానవ ప్రతిష్ఠను అనుభవించాలని ఆయన వాంఛించారు. తమ జాతీయ స్వాతంత్ర్యానికి భారతీయులు సాగించిన పోరాటం పరిణామాలను ఆయన శ్రద్ధగా గమనించి, వారి విజయాలకు ఆనందించారు. "విశేష ఘటనలు" అనే రచనలో ("సోవ్ రెమెన్నిక్", సం. 10, 1912) గోర్కీ యిలా వ్రాశారు : "భారత దేశంలో దాయణ బ్రిటిష్ పరిపాలనకు వ్యతిరేకంగా జరిగే జాతీయ విముక్తి ఉద్యమ సత్వరాభివృద్ధిని ఒకసారి చూడండి."

### "ప్రతి మానవుడూ మానవుడుగా వుండాలి"

"మానవుని క్షుద్రవాంఛలకు నేను శత్రువుడను; ప్రతి మానవుడూ మానవుడుగా వుండాలని నేను కోరుతున్నాను" అని గోర్కీ తన "మానవుడు" అనే పద్యంలో వ్రాశారు. తన కలలు సోవియట్ల భూమిలో నిజమవడం ఆయన చూశారు. సామ్యవాదాన్ని నిర్మిస్తున్న సోవియట్ ప్రజలు, మహత్తర కార్యాలు సాధిస్తున్న నిజమైన శ్రామికవీరులవడం ఆయన చూశారు. ఆయన తన ప్రశంసాభావాన్ని యిలా వ్రాశారు : "నూతనరాజ్యాన్ని నిర్మిస్తున్న నూతన రష్యన్ మానవుడే నా ఆనందం, నా గర్వకారణం."

"సోవియట్ల భూమిలో", "వీరుల కథలు" అనే సంపుటాలలోని కథలన్నా యకులలో అద్భుత సామాన్య సోవియట్ ప్రజలు వాస్తవికంగా చిత్రింపబడ్డారు. ప్రతిదానినీ మానవుడే చేశాడు, మానవుడే గానిని గొప్పదిగా చేశాడు అనే లోతైన "వీరుల కథల"కు ఆధారంగా తీసుకున్నారాయన. గోర్కీ కథానాయకులు సామ్రత కలిగిన సామాన్య ప్రజలు. వారు దేశ శ్రేయస్సు దృష్ట్యా పనికిస్తారు కాబట్టి తమపనులంటే ఎంతోయిష్టంగా, తమ శక్తికొద్దీ ఉత్తమంగా చేసే లక్షలాది మంది వున్నారు. వారు ఎంగుకింత శ్రద్ధ తీసుకుంటున్నారో, వారందరికంత కష్టపడి పనిచేస్తున్నారో, ఆత్మ విమర్శ చేసుకుంటున్నారో, పనిలో ధైర్యసాహసాలను ప్రదర్శిస్తున్నారో యిదే ఒకదం చేస్తుంది.

### లెనిన్ ప్రతిభను గురించి గోర్కీ అభిప్రాయాలు

విప్లవారంభదశలలో గోర్కీ కలగన్న మానవలక్షణాలు లెనిన్‌లో సంపూర్ణంగా వుండడం ఆయనకనుగొన్నారు. లెనిన్‌కు ప్రజలలోగల సాన్నిహిత్యాన్ని ఆయన శక్తివంతమైన మాటలలో యిలా నిర్వచించారు. లెనిన్ "సత్యం ఎంత నిరాడంబరమో అంత నిరాడంబరుడు." ఆయన "అశ్చర్యం కొలిపే మానసికశక్తి, గొప్ప ఆశాభావం" కలవాడు. "భౌతికవాది యొక్క క్రియాత్మక ఆశావాదం" ఆయన ప్రధానలక్షణం. ఆయన, ప్రజా శ్రేయస్సు సర్వదా అంతిమలక్ష్యంగా

(మిగతా 4 వ పేజీలో)

## చైనా ప్రభుత్వపు అపార మైన ఆత్మవిశ్వాసం

### శాసనసభ సమావేశంలో ప్రస్ఫుటమైనదని పరిశీలకుల వ్యాఖ్య

పెకింగ్, జూలై 1

చైనా జాతీయ శాసనసభ సమావేశం నిన్న ముగిసింది. దేశంలోని పరిస్థితిని ఇంకా మరికొంత బాగుపడిన విషయాన్ని సమావేశంలో అందరూ గుర్తించారు.

రాజకీయంగానూ, ఆర్థికంగానూ ప్రభుత్వం సాధించిన సుస్థిరత యీ సమావేశంలో ప్రస్ఫుటమయిందని పరిశీలకులు అంటున్నారు. అంతేకాదు. తన లోపాలనూ, దేశ పురోభివృద్ధి ఇంకా వేగంగా సాగకుండా ఆలోపాలు అడ్డుతగులుతున్నాయన్న సంగతిని ప్రభుత్వం గుర్తించి, సమావేశంలో విమర్శించిన విషయాన్నీ కూడా పరిశీలకులు గమనించారు.

దేశంలో సోషలిస్టు వ్యవస్థను నెలకొల్పడంలో గత సంవత్సరంలో చైనా అనేక విజయాలను సాధించింది. వ్యవసాయరంగాన్ని సమిష్టి వ్యవసాయ క్షేత్రాలుగా రూపొందించింది. దేశంలోని పెట్టుబడిదారులందరూ ప్రభుత్వ-వ్యక్తిగత మిశ్రమ సంస్థల్లో చేరేలా చేసింది. ప్రజాతంత్ర ప్రబోధనద్వారానే దీనిని సాధించింది.

దేశంలో కొంతవరకు రాజకీయ, ఆర్థిక వికేంద్రీకరణను అమలు జరుపుతూ ప్రభుత్వం ఇప్పుడు చేసిన నిర్ణయాల్లో, పైవిజయాల ఫలితంగా ప్రభుత్వానికి కలిగిన అపారమైన ఆత్మవిశ్వాసం ప్రస్ఫుటమవుతున్నదని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

చైనాప్రజలు సాధించిన విప్లవాన్ని ఇప్పుడు సుస్థిరం చేయవలసి ఉన్నదని జాతీయ శాసనసభ నిర్దేశించింది. దేశంలో సోషలిస్టు నిర్మాణం ప్రధానంగా పూర్తి అయింది. దీనిని కూడా పటిష్ఠం చేసుకోవలసిఉన్నదని శాసన సభ్యులు ఆదేశించింది.

### స్వేచ్ఛగా విమర్శలు

శాసనసభ సమావేశంలో మొత్తం 163 ఉపన్యాసాలు జరిగాయి. వీటిలో 28 మాత్రమే ప్రభుత్వ వర్గం చేసినవి. ప్రభుత్వంపై స్వేచ్ఛగా, నిర్మొహమాటంగా విమర్శలు సాగాయి. మంత్రులు తమ లోపాలను దాపరికం లేకుండా ఒప్పుకోవడంకూడా జరిగింది.

శాసనసభ సభ్యులు చేసిన అన్ని ప్రసంగాలూ అనుభవం మీదా, స్వయం పరిశీలనమీదా ఆధారపడినవే. సమగ్రమైన వివరాల

# రేడియో

జూలై 5 గురువారము

## హైదరాబాద్.

**411.0 మీటర్లలో ఉదయం :**

7-15 బి. బి. వరదరాజన్ : కృతులు; 8-30 భజన్; 8-45 తత్వాలు; 12-30 సుగమ సంగీత్; 1-0 ప్రేమ్-సంసార్ (హిందీ, ఉర్దూ); 1-45 వేణువు; 3-45 పాఠశాలల కార్యక్రమము; 5-30 ఎమ్. సౌమిత్రి; 6-0 క్వార్టెట్ హుస్సేన్ : ఖయాల్ పూర్వ (ఏక్ తాళ్); 6-15 తప్పాలు; 6-30 పలు బాణి ముచ్చటలు, మాటా మంతీ, ప్రసంగశకలాలు, మనుచరిత్ర ప్రసంగం; 7-15 రంగులరాట్నం, పంచతంత్రి కథలు, విష్ణుశర్మ, శిష్యులు చీమకథ; 7-50 టి. వి. విశ్వనాథన్; 8.30 ప్రసాద్ గీత్ (ఢిల్లీనుండి రికా); 9-30 టి. వి. విశ్వనాథన్ : కృతులు; 10-0 క్వార్టెట్ హుస్సేన్: ఖయాల్ దర్బారీ; 10-30 సమాప్తి.

## మద్రాసు వి.

**211.3 మీటర్లలో ఉదయం :**

7-30 కె.ఎస్.వేదనాయకి: కృతులు; 12-0 కార్మికులకు; 12-30 కె. ఎస్. నారాయణన్ : వీణ; 1-0 గీతమాలిక; 1-40 గానమంజరి; 2-0 సుగమసంగీత్; 2-10 యు. వి. వెంకటకృష్ణయ్యర్ : కృతులు; 6-15 గ్రామస్థులకు : వ్యవసాయగోష్ఠి చర్చ, వాద్యసమ్మేళనం, ప్రబంధపఠనము; 7-15 గ్రామస్థులకు: గీతావళి - ఇవటూరి ఇందిర; 7-30 ప్రభావాహిని : ఆంధ్రులపై తమిళుల ప్రాభవము ప్రసంగం - నూమిడిపూడి వెంకటరంగయ్య; 7-45 సంధ్యాగానం 8-0 కేరళదేశపు జానపదగేయాలు; 9-15 ఇంగ్లీషు కథానిక; 9-30 మహావైద్యనాథ అయ్యర్ మేళరాగమాలిక "ఇందుచక్ర"; 10-0 శ్రోతలు కోరిన పాటలు; 10-30 సమాప్తి.

## విజయవాడ

**357.1 మీటర్లలో ఉదయం :**

7-15 మెహనాయ్ : కె. ఆర్. బాదల్, బృందం, శంకరరావ్ గైక్వాడ్; 7-30 సుప్రభాతము; 1-0 మహిళా మండలి; 1-30 ఫిల్మ్ గీతాలు; 5-30 కె వి. రెడ్డి: వయోలిన్ 6-15 గ్రామస్థులకు: వ్యవసాయగోష్ఠి వాద్యసమ్మేళనము. ప్రబంధపఠనము; 7-15 గీతావళి : ఇవటూరి ఇందిర; 7-30 ప్రభావాహిని : ఆంధ్రులపై తమిళుల ప్రాభవము (మద్రాసు నుండి రికా); 7-45 వాడికథా కాలక్షేపము - పాతూరి మధుసూదనరావు; 8-30 ఎ వి. ఆర్ వాద్యబృందము: కృతులు; 8-45 గానసుధ; 9-15 గీతావళి : ఇవటూరి ఇందిర; 9-30 కె వి. రెడ్డి: వయోలిన్; 10-0 సమాప్తి.

## తాడిపత్రి మార్కెట్ సొసైటీ ఎన్నికలు

అనంతపురం, జూన్ 30

అనంతపురం జిల్లా తాడిపత్రి తాలూకా మార్కెటింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం జూన్ 26 వ తేదీన సొసైటీ ఆవరణలో జరిగింది. మార్కెటింగ్ సొసైటీ సభ్యత్వం 1250 మందిలోనూ 250 మంది హాజరయ్యారు.

1955 - 56 సంవత్సరం బడ్జెట్టును, 1956 - 57 అంచనాల బడ్జెట్టును ప్రవేశపెట్టి ఆమోదించారు. 1954 - 55 సంవత్సరం ఆడిట్ రిపోర్టును ఇన్ స్పెక్టర్ ప్రవేశపెట్టారు. 5 వేల చిల్లర అప్పు తేలింది. దీనివై సభ్యులు తీవ్రంగా విమర్శించారు. అప్పు తేలడానికి కారణాలు అడుగగా ఇన్ స్పెక్టర్ ఆదాయంకన్నా నిబ్బంది ఖర్చులు యెక్కువైన వన్నారు. వెనుకటి సంవత్సరాల నుండి వస్తున్న లోటు వల్లనే ఈవత్సరం కష్టపడుతున్న దన్నారు. సభ్యులు చాలా మంది తమ పేరు మొత్తాలు వాపసు చేయమని కోరారు. అధ్యక్షుడు శ్రీ కె. సి. వెంకటరామిరెడ్డిగారు కూడా పేరు మొత్తాలను వాపస్ తీసుకొని సొసైటీని రద్దుచేయడమే మంచిదన్నారు. దీనివల్ల రైతులకు లాభం లేదన్నారు. కాని ఎక్కువ మంది సభ్యులు వుండాలనే అభిప్రాయం వెల్లడించారు.

ఎన్నికల్లో శ్రీ చల్లా సుబ్బరాయుడు (ఎం. ఎల్. ఎ.), కె. సి. వెంకట రామిరెడ్డి, భూమిరెడ్డిగారి నారాయణరెడ్డి, చంద్రాయుడు, సి. జె. కొండయ్య, తిరుపాలరెడ్డి, రంగనాయకులు, యా. హనుమంతరెడ్డి, ముత్యాల భోగేశ్వరరెడ్డిగార్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# సంపాదక లేఖలు

## ఆంధ్ర సర్వీస్ కమీషన్ పరీక్షలు

మహాశయా !

సాధారణంగా ప్రతియేడు జరిగే రాష్ట్రసర్వీస్ కమీషన్ పరీక్షలు రాష్ట్రవిభజన దృష్ట్యా ఈ యేడు వాయిదా వేయబడినాయి. మద్రాసు ప్రభుత్వం అన్ని స్థాయిలలో పోటీ పరీక్షలు (యస్. యస్. యల్. సి; ఇంటర్; బి. ఏ; ఆనర్సు) జరుపుటకు ఈ యేడు నిశ్చయించింది. కేంద్ర ప్రభుత్వం కూడా ఐ. ఏ. యస్. తదితర పోటీపరీక్షలు మామూలుగా జరుపుతూవుంది. వినస్తూను యీరాష్ట్రాల విభజన ఒక ఆంధ్రకు మాత్రమే ఏల అడ్డువచ్చిందో అర్థముకాదు.

సర్వీస్‌కమీషన్ పరీక్షలువాయిదా వేస్తే అభ్యర్థుల వయః పరిమితి మించిపోయే ప్రమాదం వుంది. కావలసిన ఉద్యోగులను తాత్కాలికంగా నియమించుకొనే అధికారము అధికారులకిస్తే, సరియైనఅభ్యర్థులకుఅన్యాయము జరగటానికే ఎక్కువ అవకాశముంటుంది.

కాబట్టి పరీక్షలు వాయిదా వేయక సకాలంలో పరీక్షలు నిర్వహింపకోరుచున్నాను.

ఇట్లు,
ఇ. నరసింహులు, రొద్దం
అనంతపురంజిల్లా.

## నందిగామ ఆస్పత్రిలో డాక్టరు ప్రవర్తన

మహాశయా,

నా చెల్లెలు జుమ్మాబీబీకి ప్రసవించే రోజులలో గుర్రపువాతం వచ్చింది. ఈనెల 24 వ తేదీ రాత్రి 2 గంటప్పుడు ఇక్కడవున్న ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లాను. వర్షం పడుతూవుంటే ఆమెను చెట్టుక్రింద వుంచి డాక్టరుగారిని లేపాను. పూర్తిగా రెండుగంటలు ఆలస్యం జరిగిన తరువాత, మంత్రసాని వచ్చింది. డాక్టరు చెప్పిన మేరకు ఆమె రోగిని చెట్టుకిందనేవుంచి ఎనిమాచేసింది. తెల్లవారిన తరువాత వరండాలోకి తీసుకెళ్లితే డాక్టరుగారు మాచేత రు 25 ల ఖరీదుగల ఇంజెక్షన్లు తెప్పించి అక్కడే దారిలో ఒక ఇంజెక్షన్ ఇచ్చి గదిలో పెట్టమనిచెప్పి వెళ్లిపోయారు. ప్రసవించే స్థితిలో వున్న రోగిని ఏమాత్రమూ పరిశీలించనయినాలేదు.

తరువాత రోగి ప్రసవవేదనతో అమితంగా బాధపడుతూ వుందని డాక్టరుగారితో చెప్పాను. మూడు గంటలకు ఒకసారి మాత్రమే వచ్చి చూస్తానన్నారు. వెంటనే రోగికి ఆపరేషన్ చేసి తనగదిలోకి వెళ్ళిపోయారు. తరువాత అరగంటకు రోగి ప్రమాదస్థితిలో వుందని చూడమని కోరాను. ప్రాణం పోయేటట్లువుంటే బయటికి లాగివేయమని డాక్టరుగారు అన్నారు. ఈ మధ్యలోనే రోగికి ప్రాణం పోయింది.

ఈ డాక్టరుగారి ప్రవర్తనను అదుపులో పెట్టాలని కోరుతున్నాను.

ఇట్లు,
షేక్ మీరాసాహెబ్,
నందిగామ.

## బిట్రగుంట హైస్కూలు

మహాశయా !

నెల్లూరుజిల్లా, కావలి తాలూకా, బిట్రగుంట గ్రామములో జిల్లాబోర్డు హైస్కూలు స్థాపించి 4 సంవత్సరములైంది. హైస్కూలు కమిటీవారు ప్రభుత్వమునకు వాగ్దానము చేసిన ధనము చెల్లించి 1 సంవత్సరముపైగా అయింది. అంతేగాక కమిటీ తన వాగ్దానములో సరిపుచ్చక, వాగ్దానమునుమించి హైస్కూలుకు ఆరు గదులుగల హాలు నొకటి, మంచినీటి బావి నొకదానిని నిర్మిస్తూంది. పరిస్థితులిట్లుండగా, గతములో వాగ్దానము చెల్లించలేదని హైస్కూలును యత్తివేస్తాం ! అంటూ చీటికిమాటికి వుత్తర్వులు పంపిన ప్రభుత్వం, వాగ్దానభంగము చెల్లించి సంవత్సరమైనా ఈ హైస్కూలుకు యింతివరకు బిల్డింగులు కట్టించలేదు సరికదా, ప్రాథమిక చర్యగా ప్లానులను సైతం తీసుకొన్నట్లు లేదు. జిల్లాకలెక్టరును దీనిగతి యేమిటి అని అడిగితే, ప్లానులు ప్లానింగ్ ఆఫీసు దగ్గరున్నాయని, ప్లానింగ్ ఆఫీసు నడిగితే అస్టిమేటులు యింజనీర్ యొద్ద నున్నవని, ఈ విధముగా తప్పుకొనడం తప్ప సరియైన సమాధానము లభించుట దుర్లభముగా యున్నది. వాగ్దానము చెల్లించలేదని చీటికిమాటికి ఒత్తిడి తెచ్చిన ప్రభుత్వం ఈవంతు వచ్చేసరికి చిన్నచూపు వహించడం శోచనీయం. వెనువెంటనే దీని విషయమై ధర్మాన్నమనుసరించి యీ హైస్కూలు నిర్మాణమునకు సౌకర్యమునుసమకూర్చవలసిందిగా ఆంధ్రప్రభుత్వాన్ని అర్థిస్తున్నాను. ఇట్లు,

బిట్రా గోవిందరాజులు,
బిట్రగుంట, నెల్లూరుజిల్లా.

## గ్రంథాలయ పరీక్షా ఫలితాలు

పటమట, జూలై 2

ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘం వారు ఈఏడు పెదపాలెంలో నిర్వహించిన పరీక్షలలో ఈక్రింది వారు ఉత్తీర్ణులైనారు.

గ్రంథాలయ విశారద
3 5 8.

గ్రంథాలయ ప్రవేశిక
రెండవ తరగతి : 1 మాత్రమే.
మూడవ తరగతి: 2 5 7 8 10 11.
విశారద తరగతి ప్రణాళికలో ప్రస్తుతం సగము మాత్రమే పూర్తి అయినది. మిగిలిన సగము వచ్చేసంవత్సరంలో పూర్తిచేయ బడుతుందట.

## వైద్య విద్వాన్ పరీక్షా ఫలితములు

విజయవాడ, జూలై 3

గత మార్చి నెలయందు జరిగిన ఆంధ్రాయుర్వేద పరిషత్తు వైద్య విద్వాన్ పరీక్షలయందు యీదిగువ నెంబర్లు కలవారు ఉత్తీర్ణులయారు.

4 5 6 9 10 11 17 21 24 29 32 34 36 38 45 50 55 58 59 67 68 70 71 83 94 95 99 101 102 104 109 114 121 122 125 137 138 139 147 156 164 170 179 180 184 185 186 188 190 191 193 197 199 203 213 215 231 238 239.

200 నెంబరు ఫలితం తర్వాత ప్రకటించబడుతుంది.

## కొత్త మధ్య ప్రదేశ్‌కు ఒకే ప్రదేశ్ కాంగ్రెస్

### మహాకోసంప్రదేశ్ కాంగ్రెసు తీర్మానం

గుణ్ణ, (మధ్యప్రదేశ్) జూలై 3

కొత్తగా ఏర్పడబోతున్న మధ్య ప్రదేశ్ కంటికి ఒక ప్రదేశ్ కాంగ్రెసు వుండాలనే అభిప్రాయాన్ని వెలిబుచ్చుతూ నిన్న ఇక్కడ మహాకోసల ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఒక తీర్మానం చేసింది.

రాష్ట్రాల పునర్నిర్మాణ సమస్య దృష్ట్యా ప్రాంతీయ విభేదాలను ప్రోత్సహించరాదన్న అఖిలభారత కాంగ్రెసు విజ్ఞప్తిని పురస్కరించుకొని మరిన మధ్యప్రదేశ్‌లోవుండే మహాకోసల, వింధ్యప్రదేశ్, మధ్యభారత్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలను కలిపి ఒకే కమిటీగా సంలీనం చేయడం అవసరమన్నారు.

## బుద్ధుని పరినిర్వాణ స్మృతి చిహ్నం

### ఉత్తమ నమూనాకు 15 వేల రూపాయల బహుమతి

న్యూఢిల్లీ, జూలై 1

గౌతమ బుద్ధుని 2,500 వ పరినిర్వాణ వార్షికోత్సవ జ్ఞాపకార్థం ఢిల్లీలో నిర్మించబోయే స్మృతి చిహ్నానికి ఉత్తమనమూనా తయారుచేసి సమర్పించినందుకు లక్నోకు చెందిన శ్రీ బి. డి. శ్రీవాస్తవకు 15000 వేల రూపాయల బహుమతిని భారత ప్రభుత్వం ప్రకటించింది.

ప్రపంచంలోని వివిధ దేశాలనుండి వచ్చిన 127 నమూనాలలో దీనిని ఉత్తమమైనదిగా కమిటీ నిర్ణయించింది.

ద్వితీయ బహుమానం పోలెండ్‌కు చెందిన ఆండ్రూస్కా-జోజెఫ్, ముల్లర్- నియోబోస్కీలకు లభించింది. దీనికి అయిదువేల రూపాయలు బహుమతి యిచ్చారు.

మూడో బహుమతి డెన్మార్క్ నుండి పంపించిన ఇద్దరు వ్యక్తులకు వచ్చింది. దీనికి రెండువేల రూపాయలు యిచ్చారు.

# పంచాయితీ ఎన్నికలు

## మరికొన్ని గ్రామాల ఫలితాలు

పెనుగొండ, జూలై 1

తణుకు తాలూకా పెనుగొండ మేజరు పంచాయితీబోర్డుకు శ్రీయుతులు పూల వెంకట సుబ్రమణ్యం, నల్లాకుల వీరరాఘవులు, తానంపుడి అప్పిరెడ్డి, తాడి సుబ్బిరెడ్డి, పిల్లి వరసన్న, వాసవెట్టి వీరన్న, కంబాల కృష్ణమ్మ, జవ్వాది శ్రీరంగనాయకులు రామిశెడి నరసింహారావు, తాటిపల్లి వెంకన్న, నూలి లక్ష్మీనారాయణ, మంగెన రామానుజం, చిట్టిగల్ల రంగయ్య, కోటిపల్లి సుబ్బన్నగార్లు ఎన్నికయారు.

### వడూరు

వడూరు పంచాయితీకి శ్రీయుతులు పెమ్మెత్స రాజగోపాలరాజు, ముదిండి వెంకట్రామరాజు, కప్పల భైరవసహాయం, ముప్పిడి చిన వెంకన్న బాలం రామమూర్తి, దాసరి నరసింహంగార్లు పోటీలేకుండా ఎన్నికయారు.

### యర్నగూడెం

కొవ్వూరుతాలూకా యర్నగూడెం పంచాయితీకి శ్రీయుతులు నరవారి శెట్టి లక్ష్మీపతిరావు, బొల్లిన వెంకట సుబ్బారావు, కారుమంచి వెంకట్రాయుడు. చిరుగుగడ్డ వీరాస్వామి, విప్పర్తి నాగయ్య, పత్తిపాటి చిన కృష్ణయ్య, ఖండవల్లి అప్పారావు, కరుటూరి రామమూర్తిగార్లు ఏకగ్రీవంగా ఎన్నికయారు.

### మూల్పూరు

తెనాలి తాలూకా మూల్పూరు పంచాయితీకి శ్రీయుతులు మూల్పూరు చినజేనియర్, ములూరి జక్రయ్య, మూల్పూరు సాలమన్, ఆవుల వెంకట్రాయుడు, సాదం అమ్మయ్య, కాకెంపూడి వెంకటేశ్వర్లు, మేనా సీతారామయ్య, పెలగా వెంకయ్యగార్లు ఎన్నికయారు.

### పెదరాపూరు

పెదరాపూరు పంచాయితీకి శ్రీయుతులు కొత్తపల్లి ఉమామహేశ్వరరావు, కొడాలి వీరయ్య, కొణిదేటి కోటయ్య, కాభమూరి రామమోహన్‌రావు, పందిపాటి ఆశీర్వాదం, కొలనీడు ప్రకాశం, కొడాలి వెంకటేశ్వర్లు, చెన్నావుళక్కిగార్లు ఎన్నికయారు.

### మోరంపూడి

మోరంపూడి పంచాయితీకి శ్రీయుతులు మోరంపూడి వెంకటేశ్వర్లు, మోరంపూడి మూర్తి, చింతంశెట్టి నాగేశ్వరరావు, గవిరిశెట్టి సీతారామయ్య, కన్నెగంటి వల్లయ్య, లంకా వీర్రాజు, జంపాల వెంకట్రామయ్యగార్లు ఎన్నికయారు.

### ఎరుకలపూడి

ఎరుకలపూడి పంచాయితీకి శ్రీయుతులు : బొంతా వల్లభరావు, పసుపులేటి చలపతిరావు, తాడిబోయిన శంకర్రావు, ముళ్లపూడి వెంకటేశ్వర్లు, షేక్ పన్నూసాహెబ్, కొత్తపల్లి ఆదయ్యగార్లు ఎన్నికయారు.

### మోపర్రు

మోపర్రు పంచాయితీకి శ్రీయుతులు కల్లూరి శ్రీరంగనాయకులు, తాళ్లూరి సుదర్శనం, మాదల ఏసురత్నం, కొడాలి నాగేశ్వర్రావు, కొడాలి అంజయ్య, జావాది అంజయ్య, కోగంటి సూర్యప్రకాశరావు, గోళ్ళ సుబ్బయ్యగార్లు ఎన్నికయ్యారు.

### కోపల్లె

కోపల్లె పంచాయితీకి శ్రీయుతులు నల్లూరు వెంకట్రామయ్య, సూర్యనారాయణ, వల్లభనేని రామశేషయ్య, చింతల ధర్మయ్య, జాలా దేవధానం, కర్లపూడి గాబ్రియల్, పుట్టా జక్రయ్యగార్లు ఎన్నికయారు.

### పెరవలిపాలెం

పెరవలిపాలెం పంచాయితీకి శ్రీయుతులు చవ్వాకుల పెద రెడ్డయ్య, దాసరి వెంకట రెడ్డయ్య, పెదవలి దేవసహాయం, పుసులూరి రాఘవులు, గాదె తాతయ్య, దాసరి వెంకట రెడ్డయ్య (తండ్రి శ్రీ కృష్ణయ్య), జవ్వాజి వెంకటేశ్వర్లగార్లు ఎన్నికయ్యారు.

### ఎలవర్రు

ఎలవర్రు పంచాయితీకి శ్రీయుతులు కొత్తపల్లి వెంకటరమణయ్య, మాదు కొండ నాగభూషణం, మండేపూడి రాఘవులు, కొత్తపల్లి కాటంరాజు, యడ్లపాటి రాఘవరావు, బొవ్వా చంద్రపాలు, గోవతాటి ఆనందరావు గార్లు ఎన్నికయారు. వీరిలో మొదటి నలుగురూ కమ్యూనిస్టుపార్టీ సానుభూతిపరులు, మిగతా ముగ్గురు కాంగ్రెసు అభ్యర్థులు.

### తకమని

ఈమని పంచాయితీబోర్డుకు శ్రీయుతులు కన్నెగంటి జానకిరామయ్య, కాళింగి వెంకటేశ్వర్లు, అంచె వెంకటేశ్వరరావు, కస్తాల లక్ష్మీనరసయ్య, చెన్నంశెట్టి వెంకట్రామయ్య, పసుపులేటి కోటేశ్వరరావు, కప్పాల రోశయ్య, గాలి యల్లమందయ్య (కా), దర్శి అంజయ్యగారలు ఎన్నికయారు.

### ముట్లూరు

గుంటూరుతాలూకా ముట్లూరు పంచాయితీకి శ్రీయుతులు కొచ్చర్ల మరియదాసు, పాలెం కొండయ్య, చేబ్రోలు రాఘవయ్య, చొప్పరపు సిద్ధయ్య, గారాపాటయ్య(కా), బుర్రా మునియ్య, పమిడి వీరయ్య, అయినంపూడి సుందరరావు, ఎడ్లపాటి పిచ్చయ్యగార్లు ఎన్నికయారు.

### కంభం

కంభం పంచాయితీబోర్డుకు శ్రీయుతులు సయ్యద్ మహబూబ్బు, ఆపిరు సాహెబ్, ఖాసింపేరా, అబ్దుల్ ఖాదర్, పూలు సుబ్బయ్య, నాగిశెట్టి సుబ్బన్న, మరియుల సంగన్న, పాపిశెట్టి పోలిశెట్టి, కె. నాయక్పిస్లారెడ్డి, ఎస్. ఎ. గఫార్, చీకటి వెంకటచెన్నయ్యగార్లు ఎన్నికయారు. వీరిలో మొదటి 5 గురు కార్మికసంఘ అభ్యర్థులు. చివరి ఇద్దరు స్వతంత్రులు, మిగతా వారు కాంగ్రెసు పక్షీయులు.

### చెన్నూరు

గూడూరుతాలూకా చెన్నూరు పంచాయితీబోర్డుకు యీ క్రింది 9 మంది అభ్యర్థులుగా ఎన్నికయారు. శ్రీయుతులు జెడ్డైన నారాయణరెడ్డి, నాగులపాటి రాఘవరెడ్డి, పట్నం మస్తానయ్య, అల్లి కృష్ణయ్య, పోకూరు సుబ్బాయలుశెట్టి, దూని క్రిష్ణయ్య, కర్న రామశేషయ్య, జాలా రమణయ్యగార్లు.

### తోటపల్లి

నూజివీడు తాలూకా తోటపల్లి పంచాయితీకి శ్రీయుతులు మొక్కపాటి గణపతిరావు, లావు కామేశ్వరరావు, మల్లంపల్లి సుబ్బయ్య, కలపాల యోహాను, చింతా భూషణం, ఆరేపల్లి సీతారామయ్య, బెజవాడ వెంకయ్యగార్లు ఎన్నికయారు.

### ఈడుపుగల్లు

విజయవాడ తాలూకా ఈడుపుగల్లు పంచాయితీకి శ్రీయుతులు నర్రా పరబ్రహ్మం, సూదులగంటి అంతోని, వెల్లంకి నరసింహారావు, కోనేరు కుటుంబరావు, మారుపూడి పెదవెంకటచలం, పర్వతనేని వెంకటరత్నం, పర్వతనేని నాగభూషణం వీరమాచినేని బసవయ్యగార్లు పోటీ లేకుండా ఎన్నికయారు.

వీరిలో మొదటి నలుగురు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులు.

### రాయినిగూడెం

నల్లగొండ జిల్లా హుజూర్ నగరు తాలూకా రాయినిగూడెం పంచాయితీలోని మొత్తం 6 స్థానాలకు యీ క్రింది కమ్యూనిస్టుపార్టీ సానుభూతి పరులు ఎన్నికయ్యారు. శ్రీయుతులు జుట్టుకొండ రామచంద్రయ్య, జుట్టుకొండ వెంకటరామ నరసయ్య, జాల తిరపతయ్య, రాచకొండ మల్లయ్యగార్లు, మరిద్దరు.

## సభలు సమావేశాలు

### నాగార్జునసాగర్ కిసాన్ మహాసభ

నాగార్జునసాగర్ ప్రాజెక్టు రైతు మహాసభ వినుకొండలో ఈ నెల 8 వ తేదీన జరుగుతుంది.

## అచ్చంపాలెం భూపోరాటానికి కొట్టివేత

బందరు, జూలై 30

దివి తాలూకా అచ్చంపాలెం భూపోరాటానికి సంబంధించి శాసన బందరు జిల్లాజడ్జి ఈ వేళ కొట్టివేశారు.

ఆంధ్రోద్యమం వెంకయ్య, పాంచాలయ్య, సత్యనారాయణ, కృష్ణారావు, తాళయ్య, లక్ష్మణస్వామి, హనుమంతరావు, ఎర్లపల్లి చిట్టియ్యగార్లు నిర్దోషులని విడుదలచేయబడ్డారు.

చల్లపల్లి జమీందారీముఖాన 1956 జనవరి 27 వ తేదీన కమ్యూనిస్టులు ఇళ్ళపై దాడిచేసినసందర్భంలో ఉభయులకు ఘర్షణజరిగింది. ఘర్షణలో జమీందారుముఖానికి గాయ మైనదనీ, కమ్యూనిస్టులను సాధించాలని ఎనమండుగురిపై కేసుపెట్టారు. దీనిని జిల్లా జడ్జికొట్టివేశారు.

## దివి తాలూకాలో 25 దుక్కుల వాన పంట పొలాల ముంపు

మంత్రిపాలెం, జూలై 2

దివి తాలూకా మంత్రిపాలెము, అవురుపూడి మున్నగు గ్రామాలలో వారము రోజుల నుంచి 25 దుక్కుల వర్షము కురిసింది. దీనివల్ల వేలఎకరాల నాటువేసిన భూములు, నాటువేయని భూములు దున్నకుండానే - మునిగిపోయినవి. మళ్ళీ ఊడ్చేందుకు ఆకు దొరకదని రైతులు ఆందోళన పడుతున్నారు. ఇంకా వర్షాలు పడుతూనే వున్నవి. మొన్నటి రోజున ఆకుశెంటు రు. 5/-లుఅమ్మింది ఈ రోజున రు. 15 నుంచి 20కు పెరిగిపోయింది. మునిగిపోయినభూమి ఎన్ని రోజులకు తేలుతుందో తెలియకుండా వున్నది.

## ప్రభుత్వ బ్యాంకు అధ్యక్ష పదవి

### ఆగస్టు 31 న డాక్టర్ మర్రాయే విరమణ

బొంబాయి, జూలై 2

ప్రభుత్వ బ్యాంకు అధ్యక్షపదవికి రాజీనామా ఇచ్చిన డాక్టర్ జాన్ మత్తాయ్ ఆగస్టు 31 వ తేదీన పదవీ విరమణ చేస్తారు. ఆయన బొంబాయి యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ పదవీ కాలంకూడా వచ్చే ఏడాదిముగుస్తుంది. డాక్టర్ మత్తాయ్ నేడు హైద్రాబాద్ నుంచి తిరిగి వచ్చారు. తాను తిరిగి తాతాకంపెనీలో చేరబోతుండేదని, తిరువాన్కూర్-కొచ్చిన్‌లో తన స్వస్థలానికి వెడతానని అన్నారు.

మానవ సంబంధాలపై తన అభిప్రాయాలను పుస్తకరూపంలో పెట్టదలచినట్లు చెప్పారు.

## పార్టీ నిధికి వధూవరుల కాన్కు

విజయవాడ, జూలై 3

విజయవాడ తాలూకా బణుకూరు గ్రామ వాస్తవ్యులు శ్రీ రాచి పూర్ణచంద్రరావు, హేమలతగార్లు తమ వివాహ సందర్భములో తాలూకా కమ్యూనిస్టు కమిటీకి రు. 5/-లు విరాళంగా యిచ్చారు.

## బజారు ధరలు

విజయవాడ, జూలై 3

(మధ్యాహ్నం గం. 1 వరకు)

### బంగారం ధరలు

| | | |
|---|---|---|
| మేలిమి పుట్టా | 103 | 8 0 |
| మూసా | 102 | 0 0 |
| నగరము 68 0 0 జూ | 67 | 0 0 |
| వెండి 100 తులములకు | 173 | 0 0 |
| 1 తులము | 1 | 12 6 |

### ధాన్యం ధరలు

| | | |
|---|---|---|
| 24 నెంబరు | 25 | 8 0 |
| వంకపన్నాలు | 24 | 8 0 |
| 12 నెంబరు | 23 | 8 0 |
| అత్యుత్కృష్ట | 28 | 8 0 |
| కనుము | 23 | 0 0 |
| కొణామణి | 23 | 0 0 |

### బియ్యం ధరలు

| | | |
|---|---|---|
| 24 నెంబరు | 58 | 0 0 |
| వంకపన్నాలు | 53 | 0 0 |
| 12 నెంబరు | 51 | 0 0 |
| అత్యుత్కృష్ట | 51 | 0 0 |
| కనుము | 50 | 8 0 |
| కొణామణి | 50 | 8 0 |

### అపరాల ధరలు

| | | |
|---|---|---|
| మినుములు 240 పౌ॥ | 57 | 8 0 |
| కందులు | 36 | 0 0 |
| వల్లపెసలు (మాగాణి) 43/- | 44 | 0 0 |
| పచ్చపెసలు 280 పౌ॥ | 42 | 0 0 |
| పచ్చపెసలు (పెట్టని) | 42 | 0 0 |
| సెనగలు (తేళవాలి) | 38 | 0 0 |
| సెనగలు (పంజాబు) | 34 | 8 0 |
| ధనియాలు 90 పౌనులు | 34 | 0 0 |
| ఉలవలు | 32 | 0 0 |
| ఆముదాలు | 40 | 0 0 |
| పంచదార (ఉయ్యూరు) | 92 | 6 3 |
| బెల్లం మణుగు 4-4-0 | 5 | 0 0 |
| మిర్చి 18/- | 26 | 0 0 |
| నీరుల్లి ,, | 1 | 8 0 |
| వెల్లుల్లి ,, 6/- | 6 | 8 0 |
| చింతపండు (మణుగు) 5/-8 | 7 | 0 0 |
| నువ్వుల నూనె (మణుగు) | 28 | 0 0 |
| కొబ్బరినూనె డబ్బా | 25 | 8 0 |
| పేరు సెనగపప్పు 177 | 57 0 0 | 59 6 0 |
| ,, నూనె మణుగు | 16 | 2 0 |
| ,, రేకు 160 పౌ॥ | 15 | 12 0 |
| ,, బక్కిపిండి 160 పౌ॥ | 17 | 8 0 |
| కొబ్బరికాయలు 1000 | 115 | 120 0 0 |
| పసుపు పుట్టి 170/- | 180 | 0 0 |
| సంచులు 100 | 98 | 0 0 |
| ఫార్వర్డు | 98 | 0 0 |

# మున్సిపల్ ఎన్నికల ఫలితాలు

బందరు, జూన్ 30

బందరు మునిసిపల్ కౌన్సిల్‌కి కాంగ్రెసు 18 స్థానాల్లోనూ స్వతంత్రులు 12 స్థానాల్లోనూ గెలుపొందారు.

కాంగ్రెసు తరపున ఎన్నికైన వారిలో శ్రీ వట్టూరి సుబ్బారావు, గోవిందరాజులు, విన్నకోట రామలింగం, విన్నకోట రామసుందరరావు, ఆకునూరు రామారావు, కాగిత సుబ్బారావు, సత్యనారాయణ, గోళ్ల ఆదినారాయణ, చిరంజీవులు, వందంశెట్టి కృష్ణారావు, ప్రసంగి లక్ష్మణరావు వగైరాలున్నారు. స్వతంత్రులుగా శ్రీ అక్బర్, డాక్టరు రాఘవరావు, తుర్లపాటి వెంకటేశ్వరరావు (పోటీలేదు) హయగ్రీవరావు, చలసాని రఘునాథరావు, కోకా నరసింహారావు, నాటకాల వీరరాఘవయ్య వగైరాలు గెలుపొందారు.

పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ విన్నకోట ధర్మారావునాయుడు, కార్యదర్శి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరరావు, సహాయ కార్యదర్శి శ్రీ ముప్పాళ్ల నర్సయ్య, శ్రీ నాయుడు నాగేశ్వరరావుగార్లు ఓడిపోయారు.

కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులు శ్రీ పీతా నాగేశ్వరరావు, బడుగు లక్ష్మయ్యగార్లు గెలుపొందారు.

### గుడివాడ కౌన్సిల్

గుడివాడ మునిసిపల్ ఎన్నికలలో కాంగ్రెసుకు 14 స్థానాలు, స్వతంత్రులకు 10 స్థానాలు వచ్చాయి.

#### గెలిచినవారు

శ్రీ అప్పనమల్లిపిశ్వేశ్వరరావు(స్వ), పర్వతనేని బ్రహ్మారావు (పోటీలేదు-స్వ), మరీదు కోటేశ్వరరావు (కాం), భాగవతుల సూర్యప్రకాశరావు (స్వ), మహ్మద్ ఇబ్రహీం (కాం), ముప్పవల అప్పలస్వామి (కాం), కటారి సత్యనారాయణ (పోటీలేదు-కాం), పూడి చిన్న బ్బాయి(స్వ), శిష్టాల ఆంజనేయశాస్త్రి (కాం), కటారి భూమయ్య (పోటీలేదు-స్వ), డాక్టరు ఎస్. శ్రీరాములు (జనరల్-స్వ), మద్దిరంగనాయకమ్మ (రిజర్వు-కాం) పూడి పోలీసు (స్వ), దుగ్గిరాల రమేశ్ చంద్ర బాబు (కాం), కోగంటి రాజబాబయ్య (కాం-పోటీలేదు), మున్నలూరి బ్రహ్మచందం (కాం), చోడవరపు సుబ్బారావు (జనరల్-కాం), ముసునూరి కస్తూరి బాయి (రిజర్వుడు-కాం), మల్లవల్లి అమ్మన్న (స్వ), చలసాని వెంకట నారాయణ (జనరల్-స్వ), బొల్లారపు సుబ్బారావు (రిజర్వుడు - స్వ), బోయిన ఆశ్రయ్య (కాం-జనరల్) పత్తిపాటి వెంకటేశ్వర్లు (కాం-రిజర్వుడు), పొలాశి దేవయ్య (కాం-పోటీలేదు).

### తాడిపత్రి కౌన్సిలు

తాడిపత్రి, జూన్ 30

అనంతపురంజిల్లా తాడిపత్రి మునిసిపల్ కౌన్సిల్‌కు ఈక్రింద పేర్కొన్న అభ్యర్థులు ఎన్నికయ్యారు.

శ్రీయుతులు ఇండ్ల రంగప్ప, బాల ఓబిరెడ్డి, బొల్లి లక్ష్మన్న (రిజర్వుడు), పాటిల్ రంగారెడ్డి, పద్దిబాలరంగప్ప, ఖాదర్ సాహెబ్ (మాజీవైర్మన్), ఉస్మాన్ సాహెబ్, హాజీ పీరా సాహెబ్, కర్నాటక రంగయ్యశెట్టి, అజీద్ సాహెబ్, జానపాటి వెంకట్రాముడు, శ్రీనివాసరావు, గూడా నాగిరెడ్డి.

### బాపట్ల కౌన్సిలు

#### శాసన సభ్యుని ఓటమి

బాపట్ల, జూన్ 30

బాపట్ల మునిసిపల్ కౌన్సిల్ ఎన్నికలలో శాసన సభ్యుడు శ్రీ మంతెన వెంకట్రాజుగారు ఓడిపోయారు. ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థుల జాబితా ఈ దిగువ ఇవ్వబడింది :

గన్నెపూడి సుబ్బారావు (కమ్యూనిస్టు పార్టీచేబలపరచబడిన స్వతంత్ర), ముస్నా అంకమ్మ (జనరల్-కమ్యూ), శ్రీమతి మద్దులూరి రాధాదేవి (రిజర్వుడు-కమ్యూనిస్టు), భోగిరెడ్డి వీరారెడ్డి (కమ్యూ), మేడికొండ వెంకటనరసింహం (రిజర్వుడు-కమ్యూ) శ్రీ శిర

# అమెరికా అణుశక్తి పరిశోధనాలయంలో ప్రేలుడు

## అనేకమందికి గాయాలు

న్యూయార్క్, జూలై 2

న్యూయార్క్ నగర శివార్లలోగల అణుశక్తి పరిశోధనాలయంలో నేడు రెండుసార్లు ప్రేలుడు సంభవించింది. ఈ ప్రేలుడు సంభవించటానికి రేడియో ధార్మికశక్తిగల పదార్థాలే కారణమన్న విషయం నిర్ధారణ చేసేందుకు అమెరికా అణుశక్తి కమిషన్ కొందరు పరిశోధకులను నేడు నియమించింది.

ప్రేలుడు కారణంగా కనీసం 8 మంది అయినా గాయపడివుంటారని వార్తలు తెల్పుతున్నాయి. కాదు, కనీసం పాతికమంది అయినా గాయపడి వుంటారని మరికొందరంటున్నారు.

మొదటి ప్రేలుడు సంభవించిన కొద్ది క్షణాలకే రెండవ ప్రేలుడు సంభవించింది.

ఈ పరిశోధనాలయం నీల్ ఫనియా విద్యుత్ పరికరాల సంస్థకు చెందినది. మేడ రెండో అంతస్తులో వుంది. శాంతిప్రయోజనాలకు అణుశక్తిని వినియోగించటం గురించి ఈ పరిశోధనాలయం కృషిసాగిస్తోంది.

ప్రేలుడు సంభవించిన ప్రాంగణంలోకి పత్రికా విలేఖరులనుగానీ, ఫొటోగ్రాఫర్లనుగానీ అధికారులు రానివ్వకుండా ఆపుచేస్తున్నారు.

## మరొక అమెరికన్ అణ్వాయుధ ప్రయోగం

జపాను నిపుణుల ప్రకటన

టోకియో, జూలై 3

అమెరికావారి అణ్వాయుధ పాటున ప్రయోగ కేంద్రమయిన బికినీ సీవుల్లో మరొక ప్రేలుడు జరిగినట్లుగా వాతావరణ పరిశీలక యంత్రాలనుబట్టి బయటపడుతున్నదని జపాన్ నిపుణులు నేడొక ప్రకటన చేశారు.

జపానులోని వాతావరణ పరిశీలన కేంద్రాలన్నిటిలోని యంత్రాలూ ఈ వేళ ఉదయం పేలుళ్లను మాపించాయని వారన్నారు.

బికినీలోని ప్రేలుడు ఉదయం ఆరు, ఏడు గంటల మధ్య జరిగి ఉంటుందని కూడా వారు తెలిపారు.

## బ్రిటిష్ అణ్వాస్త్ర పరీక్ష వల్ల కలకత్తాకు ప్రమాదం లేదట

బ్రిటిష్ శాస్త్రజ్ఞుని వ్యాఖ్య

కలకత్తా, జూలై 2

బ్రిటిష్‌వారు మాంటిబెల్లోదీవులలో సాగించిన అణ్వస్త్ర పాటుక పరీక్షల వల్ల కలకత్తాపై రేడియో ధార్మికశక్తి ప్రసరించే అవకాశాలేదని మాంటిబెల్లో పరీక్షలను పర్యవేక్షించిన శాస్త్రీయ శాఖ అధిపతి ఎ. ఈ. ఆడిమ్స్ నేడిక్కడ విలేఖరులకు చెప్పారు. ఈయన సిడ్నీనుంచి లండన్ వెడుతున్నారు.

తాము పరీక్షలు జరిపేటపుడు, మానవుల జీవితాలకు ప్రమాదం లేకుండా, అన్నివిధాలైన జాగ్రత్తలు తీసుకోబడినాయన్నారు. తమ పరీక్షలు జయప్రదమైనాయని, ఆస్తులకుగాని, జీవాలకుగాని నష్టం కలుగలేదని అన్నారు. అడవిపిల్లులు తప్ప ఆ దీవిలో మరేమీ లేవన్నారు.

## జపానులో అణుశాస్త్ర పరిశోధన

ఆస్ట్రేలియా శాస్త్రజ్ఞుని ప్రశంస

డార్విన్, జూలై 1

శాంతియుత ప్రయోజనాలకు అణుశక్తిని వినియోగించడం విషయమై జపానులో పరిశోధన మంచి పురోగతిగా సాగుతూందని సిడ్నీ (ఆస్ట్రేలియా) యూనివర్సిటీ అణువిజ్ఞానశాస్త్రశాఖ అధిపతి ప్రొఫెసర్ హోరీ మెస్సెల్ నేడిక్కడ తెలిపారు. ఈవిషయంలో అమెరికా, బ్రిటన్‌లకు జపాను మరొక ఏడాదిలోనే గట్టి పోటీదారు కాగలదనికూడా అన్నారు.

ఆస్ట్రేలియాకూ, జపానుల్లోని విజ్ఞాన శాస్త్ర పరిశోధనాలయాలను పరిశీలించి ఈయన ఈవేళే ఆస్ట్రేలియాకు తిరిగివచ్చారు.

జపానుకు వెళ్ళేటప్పుడు, పశ్చిమ రాజ్యాలనుండి వారెంతో కాపీకొట్టారో చూద్దామనే వెళ్లాను. కాని, తీరా చూచేసరికి వారేమీ కాపీ కొట్టలేదు సరికదా, తమ స్వంత పద్ధతుల్లో పరిశోధనలు సాగిస్తూ పశ్చిమ రాజ్యాలకన్నా ముందుకు సాగిపోతున్నారని తెలుసుకొని ఆశ్చర్యపడ్డానని ఆయన అన్నారు.

## లంకలో బ్రిటన్‌కి కొన్ని సౌకర్యాలు

ఇచ్చే వీలున్నదని బండారునాయకే

లండన్, జూలై 2

వచ్చే ఆదివారంనాడు తాను స్వదేశానికి తిరిగి వెళ్ళేముందే ఆ లంకలోని సైనిక స్థావరాలను గురించి బ్రిటిషు - సింహళ అధికార ప్రకటన వెలువడుతుందని శ్రీ బండారు నాయకే పత్రికా విలేఖరుల సమావేశంలో వెల్లడించారు.

ట్రింకోమలీలో బ్రిటిషు నౌకాస్థావరం, కాతునాయకేలో బ్రిటిషు విమానస్థావరం వుండటం తన ప్రభుత్వ విధానానికి పూర్తిగా వ్యతిరిక్తమైన విషయమని ఆయన స్పష్టంచేశారు.

ఉభయుల అంగీకారంపైన బ్రిటిషు వారికి కొన్ని సదుపాయాలు కల్పించటానికి వీలున్నదని శ్రీ బండారు నాయకే అన్నారు. అయితే ఆ సదుపాయాలు ఏరూపంలో వుంటాయో మాత్రం ఆయన వివరించలేదు.

## సోవియట్ యూనియన్, చైనా దేశాలలో పర్యటన

త్వరలోనే తాను సోవియట్ యూనియన్, చైనాదేశాలను సందర్శించనున్నానని, అయితే ఎప్పుడు సందర్శించేది యింకా నిర్ధారణ కాలేదని శ్రీ బండారు నాయకే పేర్కొన్నారు.

నవచైనాకు వి. రా. స. లో తక్షణం ప్రాతినిధ్యం ఒసగాలనీ, ఇంతవరకు ప్రాతినిధ్యం ఒసగకపోవటం చాలా శోచనీయమైన విషయమనీ లంక ప్రధాని అన్నారు.

ఆసియా, ఆఫ్రికా దేశాల ద్వితీయ మహాసభను పెంటనేగాక, కొద్ది రోజులు పోయాక కాయిరోలో ఏర్పాటుచేస్తే బాగుంటుందని ఆయన అన్నారు.

## వామపక్షాలమధ్య ఐక్యత అవసరం

హెచ్. వి. కామత్ అభిప్రాయం

బొంబాయి, జూలై 2

ఆగస్టులో సమావేశం కానున్న ప్ర. సో. పార్టీ నేషనల్ కౌన్సిల్ వచ్చే ఎన్నికలలో ఇతర పార్టీలతో ఒప్పందాలు చేసుకోనే సమస్యను పరిశీలిస్తుందని ప్ర. సో. పార్టీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు శ్రీ హెచ్. వి. కామత్ నేడిక్కడన్నారు.

తమిళనాడు, ఆంధ్ర, కేరళ, కర్ణాటకములలో 3 వారాలుపాటు పర్యటించి వచ్చిన శ్రీ కామత్ నేడు పత్రికలవారితో మాట్లాడుతూ, పార్టీ విధాన ప్రకటనలో ఎన్నికల ఒప్పందాలకు అవకాశం లేకపోయినా దేశంలో అటువంటి ఒప్పందం కావాలని గట్టిగా కోరడమూ, కాంగ్రెసు పరిపాలన యిచ్చ వున్న అయిష్టతనూ చూశాక వెనుకటి విధానాన్ని పునరాలోచించవలసి వుందన్నారు.

కాంగ్రెసును అధికారం లోంచి తొలగించేటందుకై వామ పక్షాలన్నీ ఏకంకావాలనే అభిప్రాయం దక్షిణాదివారిలో బలంగా వున్నదని ఆయన అన్నారు.

మొత్తం మీద ఆ అభిప్రాయం బాగున్నట్లే అనిపిస్తూందని శ్రీ కామత్ అన్నారు.

ఉత్తర ప్రదేశ్‌లోని హల్ద్వానీ సమీపంలోని కిచ్చాలోద్ద విమానాశ్రయం నిర్మించడానికి భారత ప్రభుత్వం నిర్ణయించింది.

## ప్రధాని నెహ్రూ 'శాంతి యాత్ర' సాఫల్యం

లండన్‌లోని భారతీయవర్గాల కథనం

లండన్, జూలై 2

ప్రధాని నెహ్రూ పశ్చిమ దేశ "శాంతియాత్ర" దాదాపు సఫలీకృతమైనట్లేభావించవచ్చునని లండన్‌లోని భారత ప్రతినిధి వర్గాలవారు వక్కాణిస్తున్నారు. ఇంతవరకు కామన్వెల్త్ ప్రధానుల సమావేశాలలో జరిగిన చర్చలవల్లనూ, వ్యక్తిగత సంప్రతింపుల వల్లనూ ప్రధానమైన కొన్ని ప్రపంచ సమస్యలపై భారత ప్రధాని నెహ్రూ, బ్రిటిష్ ప్రధాని ఈడెన్‌కు మధ్య భావసామ్యం హెచ్చుగా సాధ్యమైనట్లు చెప్పబడుతోంది.

అయితే అనేక ప్రధాన సమస్యలపైన సర్ ఆంథోనీ ఈడెన్‌కు, శ్రీ నెహ్రూకు మధ్య యిప్పటికీ అభిప్రాయభేదాలు వుండనే వున్నాయని ఆ వర్గాలవారు అంటున్నారు. కర్నల్ నాజర్ నాయకత్వాన ఈజిప్టుదేశం బలీయమైన శక్తిగా తయారవడం పశ్చిమ ఆసియాలో శాంతి సుస్థిరంకావటానికి దోహదమిచ్చిందని శ్రీ నెహ్రూ అభిప్రాయపడుతున్నారు. కాని, బ్రిటిష్ ప్రధాని మాత్రం అందుకు విరుద్ధంగా అభిప్రాయపడుతున్నారు. అలాగే అణ్వస్త్రాల విషయంలోను, సైనిక కూటాల విషయంలోను వారిద్దరి మధ్య తీవ్రమైన అభిప్రాయభేదాలున్నాయి.

పోతే, శాంతియుత సహజీవనం, కలసి విధానం సమస్యలపైన ఈడెన్ తన పూర్వ వైఖరిని కొంతవరకు మార్చుకున్నారని చెప్పబడుతోంది. గత కొలది సంవత్సరాలుగా భారత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం సరియైనదేనని ఈడెన్ అంతరంగికి సంప్రతింపుల సందర్భంలో ఒప్పుకొంటున్నారట కూడా.

## బ్రిటిష్ మంత్రులకు నెహ్రూ విందులు

లండన్, జూలై 2

ప్రధాని నెహ్రూ ఏర్పాటు చేసిన విందులలో బ్రిటిషు మంత్రివర్గంలోని ముఖ్యులంతా నేడు పాల్గొన్నారు.

ఉత్తరోత్తరా నవచైనాతో కామన్వెల్తు దేశాలు పెట్టుకొనతగు సంబంధాలు ఎలా వుండాలి అన్న సమస్యను గురించి కామన్వెల్తు ప్రధానులు చర్చించిన రోజునాడే ఈ విందులు జరగటం గమనార్హం అని పి. టి. ఐ. ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు.

ప్రధాని నెహ్రూ ఏర్పాటుచేసిన విందులలో బ్రిటిష్ విదేశాంగమంత్రి సెల్విన్‌లాయిడ్, కామన్సుసభ నాయకుడు ఆర్. ఎ. బట్లర్, కలుపుశాఖా మంత్రి లెనాక్స్ బాయిడ్, ఎరల్ మౌంట్ బాటెన్ మున్నగు ప్రముఖులు పాల్గొన్నారు.

నేటి సాయంకాలం ప్రధాని నెహ్రూ గౌరవార్థం శ్రీమతి విజయలక్ష్మి ఏర్పాటు చేసిన నేటి విందులో సోవియట్ యూనియన్, అమెరికా, ఆసియా, ఆఫ్రికా దేశాల రాయబారులు అనేకమంది పాల్గొన్నారు.

## పత్రికా రచయితలకు అంతర్జాతీయ విశ్రాంతి మందిరం

న్యూఢిల్లీ, జూలై 2

పత్రికా రచయితలకు అంతర్జాతీయ విశ్రాంతి మందిరాన్ని ఏర్పాటు చేయాలనే సూచనను ఇటీవల హెల్సింకీలో జరిగిన అంతర్జాతీయ పత్రికా రచయితల మహాసభ ఆమోదించింది. బల్గేరియా ప్రతినిధివర్గం ఈ సూచన చేసింది.

## కాన్‌స్టాన్‌టిన్ నగరంలో ఫ్రెంచి సైనికుల సోదా

ఆల్జీర్స్, జూలై 2

ఫ్రెంచి సైనికులు, పోలీసులు కలిసి నేటి రాత్రి కాన్‌స్టాన్‌టిన్ నగరాన్ని చుట్టుముట్టి, జాతీయ వాదుల కోసం సోదాలు సాగిస్తున్నారు.

## తైవాన్ సమస్యపై కామన్వెల్తు ప్రధానుల చర్చలు

లండన్, జూలై 2

కామన్వెల్తు దేశాల ప్రధాన మంత్రులు తైవాన్ సమస్యను గురించీ, చైనాతో వ్యాపారపరమైన సంబంధాలను గురించీ నేడు పట్టింపుగల పాటు చర్చించారు.

తైవాన్ సమస్య, చైనాతో నాణ్యజ్ఞసంబంధాలు ఏర్పడుతోటా, వి. రా. స. లో చైనా ప్రాతినిధ్య సమస్యలను గురించి వారు నేటి సమావేశంలో ప్రధానంగా చర్చించారని తెలుస్తోంది.

కామన్వెల్తు దేశాలు చైనాతో తమవాణిజ్య సంబంధాలను పెంపొందించుకోటానికి ఎక్కువ అవకాశాలున్నాయని అనేకదేశ ప్రధాని ఒకరు సమావేశంలో నొక్కి చెప్పారట.

ఆగ్నేయాసియాలోని పరిస్థితిని గురించీ, ముఖ్యంగా వియత్నాం సమస్యను గురించీ కామన్వెల్తు ప్రధాన మంత్రులు తమపరి సమావేశంలో చర్చించుతారని తెలుస్తోంది.

## రష్యా అనుభవాల పరిశీలన

అధికారభాషా సంఘ కార్యదర్శి రష్యా ప్రయాణం

న్యూఢిల్లీ, జూలై 2

అధికార భాషాసంఘ కార్యదర్శి శ్రీ ఎస్. జి. బార్వే త్వరలోనే సోవియట్ యూనియన్‌కు బయలు దేరుతున్నారు. సోవియట్ కూడా బహు భాషలు కలదేశమే. అక్కడ భాషాసమస్య పరిశీలించడానికే ఆయన ప్రయాణం.

దేశంలోని భాషలకు నష్టం కలగకుండా కేంద్ర ప్రభుత్వ వ్యవహారాలకోసం సోవియట్ యూనియన్ ఒక భాషను ముందుకు తెచ్చింది. ఈ ఏర్పాట్లు ఎలా జరిగాయో, దాని కష్ట నిష్ఠురాలేమిటో పరిశీలించడం భారతదేశంలో జరుగుతున్న ప్రయత్నాలకు తోడ్పడుతుంది.

భాషా సంఘం తన నివేదికను ఈ మాసాంతంలో ప్రభుత్వానికి అందచేస్తుంది.

ఆచార్య వినోబాభావే జూలై 8 న పుదుచ్చేరి చేరుకుంటారు.

# పోలెండు అల్లరులకు అమెరికా ప్రోద్బలం

## సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ విశితవిమర్శ

మాస్కో, జూలై 2

ఇటీవల పోలెండ్‌లోని పోజ్నాన్ నగరంలో జరిగిన అల్లరులు అమెరికా ప్రభుత్వం కేటాయించిన డబ్బుతో సాగించబడ్డాయని సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టి కేంద్రకమిటీ ఒక తీర్మానంలో పేర్కొంది.

ఆ తీర్మానం పార్టీ పత్రిక "ప్రావ్దా"లో ప్రకటించబడిందని మాస్కో రేడియో నేడు తెలియజేసింది.

సోవియట్ యూనియన్‌లోను, తదితర సోషలిస్టు దేశాలలోను అల్లరులను ప్రోత్సహించేందుకు అమెరికా ఏటేటా కోట్లకొలది డాలర్లను ఖర్చుపెట్టుతున్న విషయాన్ని ఆ తీర్మానంలో ఉదహరించారు.

"ఉక్కుతెర వెనుక దేశాలలో స్వాతంత్ర్యాన్ని పోత్సహించే నిమిత్తం" అని చెప్పుతూ అమెరికా సెనేట్ యిటీవల ఆదనంగా 2½ కోట్ల డాలర్లను కేటాయించిన సంగతిని కూడా ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో వుద్యోగుల జీతాలు

కర్నూలు, జూలై 2

ప్రస్తుతం ఆంధ్రలో వుద్యోగులకిస్తున్న జీతాలూ, అలవెన్సులే ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డాక వుద్యోగులందరికీ ప్రాతిపదిక కాగలవనే ఆలోచనతో ఆంధ్రప్రభుత్వం పనిసాగిస్తూందని నేడొక అధికారి అన్నారు.

అయితే ఈ విషయంలో ఆంధ్ర, హైద్రాబాద్ ప్రభుత్వాలు విస్పష్టమైన నిర్ణయానికి వచ్చి వుండలేదనీ, ఒకవేళ ఏదన్నా నిర్ణయం జరిగినా దానిని కొత్త రాష్ట్ర ప్రభుత్వం మార్చవచ్చుననీ ఆయన అన్నారు.

ఈనాడున్న ఏర్పాట్ల ప్రకారం హైద్రాబాద్ ప్రభుత్వోద్యోగులకు ఆంధ్రలో వారికన్న ఎక్కువ జీతాలు లభిస్తాయంటే, కొత్తరాష్ట్రంలోకూడా అదే కొనసాగించబడుతుందనీ, కాని, కొన్ని సందర్భాలలో హైద్రాబాద్ రాష్ట్రంలో ఇస్తున్న జీతాలు ఆంధ్రలోకన్న చాల తక్కువగా వున్నాయనీ ఆయన చెప్పారు.

## రేవులలో ఒత్తిడి సరిదిద్దేందుకు కేంద్రాధికారి

కలకత్తా, జూలై 2

అన్నిరేవులవద్దా ఎగుమతి దిగుమతులు క్రమబద్ధంగా జరిపించేటందుకై భారత ప్రభుత్వం ఒక కేంద్రాధికారిని నియమించింది. వీరు రైల్వేశాఖ, వర్తకుల సహకారంతో సరుకులరవాణాఒడుదుడుకులూ, ఒత్తిడీ లేకుండా సాగిపోయేటట్లు చూస్తారు.

## 200 మంది గని కూలీల అరెస్టు

నిషేధాజ్ఞలు ధిక్కరించారని ఆరోపణ

బికనీర్, జూలై 2

నిన్నరాత్రి బికనీర్‌కు పద్దెనిమిది మైళ్ళలోవున్న జాన్‌సార్ అనేచోట జిప్సంగనులలో రెండువందలమంది పనివారిని పోలీసులు అరెస్టు చేశారు. బహిరంగ సభలమీదగల నిషేధాజ్ఞలను ధిక్కరించారని వారిమీద ఆరోపణ.

అరెస్టయిన వారిలో ప్ర. సో. పార్టీ రాష్ట్రశాఖ కార్యదర్శి శ్రీ మురళీధరవ్యాసే ఒకరు.

హద్దుమీరి నడిచారనే ఆరోపణతో ఆరుగురినన్న అరెస్టు చేశారు.

జూన్ 25 నుంచీ జిప్సంగనికూలీలు 1400 మంది సమ్మె చేస్తున్నారు.

## పోస్టల్ వుద్యోగుల అసమ్మతి ప్రకటన

2 వ తేదీన జీతాలు తీసుకొనని రాకరణ

మద్రాసు, జూలై 2

మూడు, నాలుగు తరగతుల పోస్టల్ వుద్యోగులు వేయినుందికి పైగా జూన్ నెల తాలూకు జీతాలను నేడు తీసుకోలేదు.

మీనంబాకం విమానాశ్రయంలో పనికోసం నియోగించిన వుద్యోగులకు రైల్వే సీజన్ టిక్కట్ల భత్యాన్ని నిలిపివేయడం అసమ్మతిగా వారంతా జీతాలు తీసుకోలేదు.

## కన్నడ రచయిత శ్రీకంఠశాస్త్రి మృతి

మైసూర్, జూలై 2

సుప్రసిద్ధులయిన కన్నడ రచయిత, నాటకకారులు అయిన శ్రీ సంబన్ గుడ్ శ్రీకంఠశాస్త్రి నేడుదయం హృదయదళనం అగి మరణించారు. వీరి వయస్సు 78 సంవత్సరాలు.

## మలబారులో అతివృష్టి

సుడిగురి మరణం

త్రివేంద్రం, జూలై 2

గడచిన అయిదు రోజులు మలబారులో వర్షాలు ధారాపాతంగా కురుస్తూండడంచేతవాగులూ, వంకలూ పొంగి రెండువేల ఎకరాల వరిపొలాలు మునిగిపోయాయనీ, ఒక చిన్నపిల్లా, ముగ్గురు పెద్దవాళ్లూ కొట్టుకుపోయారనీ తెలుస్తోంది.

కాలికట్, చిరక్కల్ తాలూకాలలో వందల సంఖ్యలో ఇళ్ళు కూలిపోయి వేలమంది నిరాధారులయ్యారు.

# వ్యాపార సంస్థల పని వారికి ప్రావిడెంటుఫండ్

## పదిహేను రోజుల్లో ప్రభుత్వ ప్రకటన వస్తుందని శ్రీ కందూభాయ్ దేశాయ్

కోయంబత్తూర్, జూలై 2

వ్యాపారసంస్థలలో పనిచేస్తున్న వారికికూడా రెండో పంచవర్ష ప్రణాళికాకాలంలో ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం కలిగించబడుతుందని కేంద్ర కార్మికమంత్రి శ్రీ కందూభాయి దేశాయి నిన్నరాత్రి ఇక్కడన్నారు.

దేశం మొత్తంలో పదివేల మందికి పైగా పనిచేస్తున్న సంస్థలలో ఈ సౌకర్యం కలిగించబడుతుందనీ, పదిహేను రోజులలో దీనిని గురించి ప్రభుత్వ ప్రకటన వెలువడుతుందనీ శ్రీ దేశాయి చెప్పారు.

జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కోయంబత్తూరుశాఖ సమావేశాన్ని ప్రారంభిస్తూ ఆయన పై విషయం చెప్పారు.

ఈనాడు సాంఘిక భీమాప్రణాళిక 11 లక్షలమంది కార్మికుల నుపకరిస్తూందనీ, రెండో పంచవర్ష ప్రణాళికలో అందరు కార్మికులకూ, వారి కుటుంబాలకూ, ఆ ప్రణాళిక వర్తింప చేయబడుతుందనీ శ్రీదేశాయి అన్నారు.

త్వరత్వరగా పారిశ్రామిక తగాదాలను పరిష్కరించేటందుకు అనువుగా పారిశ్రామిక తగాదాల చట్టాన్ని సవరిస్తానున్నారు. సాధ్యమైనంతవరకు చర్చల ద్వారానే వానిని పరిష్కరించడానికీ, అవి విఫలం అయినప్పుడు మధ్యవర్తి పరిష్కారానికి సిద్ధపడేటట్లు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. అత్యవసర పరిస్థితులలో కోర్టు పరిష్కారం కోరబడుతుందన్నారు.

వచ్చే అయిదేళ్ళలో పారిశ్రామిక కార్మికుల కోసమూ, తక్కువ ఆదాయాలవారి కోసమూ ప్రభుత్వం 20 లక్షల ఇళ్ళు కట్టించుతుందని ఆయన చెప్పారు.

దేశంలో ద్రవ్యోల్బణం కలగకుండా ప్రభుత్వం శ్రద్ధతీసుకుంటుందనీ, ఇండియన్ బ్యాంకును, భీమా వ్యాపారాన్ని, ప్రభుత్వ వాణిజ్యాన్నీ జాతీయం చేయడం వలన ద్రవ్యోల్బణాన్ని ఏక్షణంలో తలఎత్తినా అణిచివేయడానికి వీలుఏర్పడిందనీ, మరీ అవసరం అయితే ఎగుమతి దిగుమతి వ్యాపారాన్ని కూడా ప్రభుత్వం తీసుకోడానికి సిద్ధపడుతుందనీ అన్నారు.

పరిశ్రమలను అభివృద్ధి పరచి, దేశసంపదలను వృద్ధిపరచడానికి కార్మికులు కృషిచెయ్యాలనీ, ప్రణాళికలో అనుకొన్న పరిమితికి జాతీయాదాయం పెరిగినప్పుడు కార్మికుల జీవన స్థాయి దానంతటదే పెరుగుతుందనీ శ్రీ దేశాయి కార్మికుల కుద్బోధించారు.

## ఆల్మోరా జిల్లాలో అధికవర్షాలు

17 మంది మరణించారని వార్త

నైనితాల్, జూలై 2

ఆల్మోరాజిల్లాలోని కుమాన్ పర్వతాలలో విపరీతంగా కురుస్తున్న వర్షాలలో కొండచెత్తాలు జారిపడి 17 మంది సజీవంగా సమాధియైపోయారని భావిస్తున్నారు.

మరో ఆరుగురు గాయపడ్డారని కూడా వార్త.

## మలబారు అడవుల్లో టేకు తోటలు

కొట్టరాదని ప్రభుత్వ ఉత్తర్వు

మద్రాసు, జూలై 2

కోయంబత్తూరుజిల్లా సరిహద్దులో వున్న మలబారు అడవులలో టేకు చెట్లు కొట్టరాదని మద్రాసు ప్రభుత్వం నేడు తంతి ద్వారా ఆజ్ఞలు పంపింది.

మలబారు పార్లమెంటు సభ్యుడు, కమ్యూనిస్టు నాయకుడు అయిన శ్రీ గోపాలన్ పడేపడే చేసిన ఆరోపణల దృష్ట్యా ప్రభుత్వం ఈ ఆజ్ఞలిచ్చిందని మద్రాసు ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం పత్రికల వారితో అన్నారు.

వి. రా. స. ఆధ్వర్యాన ఏర్పరచబడిన అంతర్జాతీయ నియోగ సంఘం 8 వ సమావేశం కలకత్తాలో నవంబరులో జరుగుతుంది.

## ప్రభుత్వంచే పాఠ్య గ్రంథాల ప్రచురణ

రాజస్థాన్ ప్రభుత్వ నిర్ణయం

జైపూర్, జూలై 2

వచ్చే సంవత్సరం నుండి రాజస్థాన్‌లో మొదటి తరగతినుండి 8 వ తరగతి వరకూ పాఠ్యగ్రంథాలను ప్రభుత్వమే ప్రచురించడానికి సంకల్పించింది.

## గోర్కీపై సమీక్ష

(2 వ పేజీ తరువాయి)

గల "సామాన్యమైనది కాబట్టి మహత్తరమైన" సృజనాత్మక భావాలు కలిగిన మానవుడు. లెనిన్ మనసు కంపాస్ ముల్లువలె సర్వదా కష్టజీవుల శ్రేయోప్రయోజనాలవైపే పురుటుంది అని ఆయన వ్రాశారు. అందువల్లనే సమస్త ప్రపంచ ప్రజలు లెనిన్‌ను అంతహృదయపూర్వకంగా ప్రేమిస్తున్నారు.

"వి. ఐ. లెనిన్" అనే తన వ్యాసాన్ని గోర్కీ ఇలా ముగించారు: "వ్లాడిమిర్ లెనిన్ చనిపోయారు. కాని ఆయన భావాలకూ, దీక్షకూ వారసులైనవారు జీవించియున్నారు. వారు జీవిస్తున్నారు. గతంలో ఎవ్వరూ, ఎక్కడా, ఎన్నడూ సాధించలేని స్థాయికి తమ కృషిని సాగిస్తూ పురోగమిస్తున్నారు."

ఈ అద్భుత ప్రజలు అటువంటి దీక్షతోనే కృషిచేస్తున్నారు. ఎందుకంటే, ప్రపంచ ప్రజలందరూ, "శ్రామిక వీరులుగా, సృజనాత్మక కృషి వీరులుగా, నవజీవన నిర్మాతలుగా" తయారు కావాలని వారు వాంఛిస్తున్నారు. వారు, మానవుడు ప్రతీచోటా ఉత్తమోత్తముడుగా రూపొందాలని కోరుతున్నారు.

## అ.భా. పాత్రికేయుల మహాసభ

మద్రాసునుండి ప్రతినిధుల ఎన్నిక

మద్రాసు, జూలై 2

అఖిలభారత పాత్రికేయుల సమాఖ్య కార్యవర్గ సభ్యులుగా మద్రాసు పాత్రికేయుల సంఘాన్నుండి ఈ క్రిందివారు ఎన్నుకోబడ్డారు:

శ్రీ వి. యస్. సుందరరాజన్, శ్రీ వి. గణపతి, శ్రీ యస్. ఆర్. శ్రీనివాసన్, శ్రీ యస్. రామనాథన్, శ్రీ యస్. యస్. వి. శాస్త్రి, శ్రీ యస్. వెంబుస్వామి.

లక్నోలో జరుగబోతున్న అఖిలభారత పాత్రికేయుల అయిదవ మహాసభకు మద్రాసునుండి 28 మంది ప్రతినిధులు ఎన్నుకోబడ్డారు.

# అంతర్జాతీయంగా పాత్రికేయుల ఐక్యత

## వివిధ దేశాల్లోని పాత్రికేయులకు హెల్సింకీలో జరిగిన మహాసభ విజ్ఞప్తి

హెల్సింకీ, జూలై 1

జూన్ 10 వ తేదీనుండి 15 వ తేదీవరకూ ఇక్కడజరిగిన అంతర్జాతీయ పాత్రికేయుల మహాసభ అత్యంత జయప్రదంగా ముగిసింది.

40 దేశాలనుండి బాదాపు 300 మంది పాత్రికేయులు హాజరయ్యారు.

భారతదేశం తరఫున ప్రఖ్యాత సంపాదకుడైన శ్రీ పోతన్ జోసెఫ్ నాయకత్వాన 18 మంది పాత్రికేయులతోకూడిన ఒక ప్రతినిధివర్గం ఈ మహాసభలో పాల్గొన్నది.

భారతీయ ప్రతినిధివర్గం యీ మహాసభలో ప్రముఖపాత్ర నిర్వహించింది. ప్రతినిధివర్గం ఉపనాయకుడైన శ్రీ రాణాజంగ్ బహదూర్ మహాసభ ప్రారంభ సమావేశానికి అధ్యక్షత వహించారు. ప్రతినిధివర్గ నాయకుడైన శ్రీ పోతన్ జోసెఫ్ జూన్ 14 వ తేదీన జరిగిన మహాసభ చివరి సమావేశానికి అధ్యక్షత వహించారు.

చర్చలలోకూడా భారతీయ ప్రతినిధులలో శ్రీ ధిరేన్ దాస్ గుప్త, శ్రీ యస్. యస్. ఘోష్, అశ్వినీ గుప్త, పృథ్వీసింగ్, తారాచంద్ గుప్త, బి. ఆర్. వాట్స్ పాల్గొన్నారు.

మహాసభ సందర్భంలో ఆసియా, ఆఫ్రికా దేశాలకు సంబంధించినపాత్రికేయులు వేరు వేరుగా సమావేశమై ఇష్టాగోష్ఠిగా సంప్రతింపులు జరుపుకొన్నారు.

ప్రపంచంలోని పాత్రికేయులంతా రాజకీయ అభిప్రాయాలతో నిమిత్తం లేకుండా ఐక్యమై ఒకేసంస్థలో కలిసి పనిచేయాలని మహాసభ విజ్ఞప్తి చేసింది.

ఈమహాసభకు పశ్చిమ యూరప్, అమెరికాలలోవున్న పాత్రికేయులకు ప్రాతినిధ్యం వహించే అంతర్జాతీయ స్వేచ్ఛా పాత్రికేయుల సమాఖ్య ప్రతినిధులు హాజరు కాలేదు.

అంతర్జాతీయ పాత్రికేయుల సంఘాధ్యక్షుడైన జీన్-మారిస్ హెర్మాన్ (ఫ్రాన్సు) మహాసభలో ప్రసంగిస్తూ, పాత్రికేయుల ఐక్యత కోసం విజ్ఞప్తి చేశారు.

ఆయన యిలా అన్నారు:

"అంతర్జాతీయ స్వేచ్ఛా పాత్రికేయుల సమాఖ్య వారు తమ సంస్థను రద్దుచేసుకొని మీవ సంస్థలో చేరదలిస్తే మా సంస్థను రద్దు చేసుకొని మేము కూడా చేరడానికి సంసిద్ధంగా వున్నాం. ఆ సంస్థలో 40 వేల మంది సభ్యులున్నారు. మా సంస్థలో 60 వేలమంది సభ్యులున్నారు. రెండు సంస్థలూ ఏకమై ఒక ఐక్యసంస్థగా ఏర్పడితే బ్రహ్మాండమైన శక్తిగా ఏర్పడగలం."

పాత్రికేయుల ఐక్యతపై మహాసభ చేసిన తీర్మానంలో యిలా వుంది:

ప్రచ్ఛన్నయుద్ధం మూలంగానూ, కృత్రిమంగా వేరువేరు రాజ్యకూటాలు ఏర్పడటంవల్లనూ నేడు అంతర్జాతీయంగా పాత్రికేయులు వేరువేరు సంస్థలలో విడిపోయి వున్నారు. ఇలా పాత్రికేయులు చీలిపోవడం పాత్రికేయుల ప్రాథమిక ప్రయోజనాలకే హానికరం.

ఉద్రిక్త పరిస్థితి చాలవరకు తగ్గిపోయింది. గాబట్టి గతంలోవున్న విభేదాలనుమరచి ఐక్యరాజ్యసమితి సూత్రాలను ప్రాతిపదికి చేసుకొని అంతర్జాతీయ ప్రాతినిధ్యంగల ఏకైక పాత్రికేయులసంస్థను ఏర్పరచుకోనేందుకు తగిన పరిస్థితులు నేడు ఏర్పడ్డాయి.

ఈ ఆశయ సాధనకు అన్నిదేశాల్లోని పాత్రికేయుల సంస్థలు, ప్రాంతీయంగానూ ఏర్పడివున్న సంస్థలన్నింటి తోడ్పాటు అవసరం. ప్రస్తుతం అంతర్జాతీయ ప్రాతిపదికై ఏర్పడిన సంస్థలు కూడా ఇంగుకు సహకరింపడగలవని మహాసభ ఆశించుతోంది.

## తూర్పుపాక్ ప్రజలకు రష్యా సహాయం

చిటగాంగ్, జూలై 2

పాకిస్తాన్‌లోని సోనియట్ రాయబారి స్పీకర్‌తో 40 వేల టన్నుల ఆహార పదార్థాలను తూర్పు పాకిస్తాన్ ప్రజల సహాయార్థం తూర్పు పాకిస్తాన్ గవర్నరు ఫజల్ హక్‌కు నేడు అందజేశారు.

ఆహారపదార్థాల కొరత ఎంతగా వారాబాధలకు లోనవుతున్న తూర్పు పాకిస్తాన్ ప్రజల సహాయార్థం సోవియట్ ప్రభుత్వం 40 వేల టన్నుల ఆహారపదార్థాలను కానుకగా యిస్తానని వాగ్దానంచేసిన సంగతి పాఠకులకు విదితమే.

సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రచురణకర్త:— కాట్రగడ్డ రాజగోపాలరావు— ముద్రణ: స్వాంత్ర ఆర్ట్ ప్రింటర్స్, లకింగ్‌సాంపేట, విజయవాడ. సంపాదకవర్గం:— మోటూరు హనుమంతరావు, (అధ్యక్షులు) కంఠంపాటి వెంకటనారాయణ, కాట్రగడ్డ రాజగోపాలరావు.